సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి...
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
గురువారం 17, ఏప్రిల్ 2025 8 పేజీలు




# ప్రైమరీ పాఠశాలల మరమ్మతులకు రూ. 83 లక్షలు మంజూరు

- పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ
- వచ్చే విద్యా సంవత్సరానికి విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూస్తాం



3లో





# అస్తవ్యస్తం...

- ఏ గ్రామం చూసిన ఏమున్నది గొప్పతనం
- నాసిరకం మెటీరియల్ - నాణ్యతలేని సిసి రోడ్లు
- నాణ్యత ప్రమాణాలు పట్టించుకోని అధికారులు
- ఇబ్బంది పడుతున్న ప్రజలు
- క్వాలిటీ కంట్రోల్ అధికారుల జాడేది..!
- కాంట్రాక్టర్లు చెప్పిందే వేదమా?.

ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ : ఏ గ్రామం చూసినా ఏమున్నది గర్వకారణం అన్నట్లుగా తయారైంది ఖమ్మం రూరల్ మండలం పరిస్థితి. మండలం లో అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం వెచ్చిస్తున్న నిధులను సక్రమంగా ఖర్చు చేయడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. కింద స్థాయి అధికారులు నిర్లక్ష్యం వలన శాశ్వత పనులకు అడ్డగోలుగా మారింది... ప్రతి గ్రామంలో సిసి రోడ్లు నిర్మాణం చేపడతానని ప్రజలకు ఎన్నికల ముందు వాగ్దానం చేశారు.. ఆయా గ్రామాల్లో ప్రభుత్వం వెచ్చించిన నిధులతో సిసి రోడ్లు నిర్మాణాలు చేపడుతున్నారు. కానీ నాణ్యత ప్రమాణాలు పాటించకుండా ఇష్టానుసారంగా సదరు కాంట్రాక్టర్లు పనులు నిర్వహిస్తున్నా, అధికారులు మాత్రం నిమ్మకు నిరెత్తినట్లుగా ఉన్నారు. దీంతో ప్రజల సొమ్ము రోడ్లపాలైందంటున్నారు. జిల్లా కేంద్రానికి అనుకొని ఉన్న ఖమ్మం రూరల్ మండలం అభివృద్ధిలో ముందంజలో ఉంది.గతంలో ఇచ్చిన వాగ్దానాల ప్రకారం ప్రతి గ్రామంలో సిసి రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా వేల కోట్ల రూపాయలను వెచ్చిస్తున్నారు. కానీ ఆ నిర్మాణాలు నాణ్యత ప్రమాణాలు పాటించాలని ప్రతి సభలలో, గ్రామ ముఖ్య నాయకులకు సమాచారం అందించారు. కాగా ఆయా గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మాణానికి తీసుకున్న గుత్తేదారులు ఇష్టానుసారంగా నిర్మాణాలను చేపడుతున్నారు. ప్రభుత్వం ఇచ్చిన నిబంధనలు పాటించకుండా వారిష్టానుసారంగా నిర్మాణాలు చేపడుతున్నారు.

వివరాలు 2లో..



# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్)- జిల్లా రహదారులపై ప్రమాదాలు జరగకుండా సమగ్రమైన రహదారి భద్రత ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్ జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. జిల్లాలో ఎక్కువ నిడివి కలిగిన జాతీయ రహదారులతో పాటు, ఆర్అండ్బీ, పంచాయతీ రహదారులు ఉన్నాయని తెలిపారు. బుధవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో రహదారి భద్రతపై జిల్లా స్థాయి టాస్క్‌ఫోర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముందుగా రోడ్డు ప్రమాదాలు ఎక్కడెక్కడ జరుగుతున్నాయో ఆ స్థలాలను గుర్తించాలని ఆదేశించారు. ప్రమాదాలు జరిగినప్పుడు తక్షణ చికిత్స నిమిత్తం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ తరపున ప్రణాళిక రూపొందించాలని డీఎంహెచ్‌వోను ఆదేశించారు.

2వ పేజీలో...

# బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి



- వరంగల్ సభ వాల్ పోస్టర్ ఆవిష్కరించిన మదన్ లాల్
- బిఆర్ఎస్ నాయకులతో మాజీ ఎమ్మెల్యే మదన్ లాల్ సమావేశం
- హాజరుకాని జిల్లా,మండల ముఖ్య నాయకులు

జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) - మండలం కేంద్రంలోని ఏవిఆర్ ఫంక్షన్ హాల్‌లో బుధవారం వైరా నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్ లాల్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. సమావేశం మదన్ లాల్ మాట్లాడుతూ ఈ నెల 27 ఆదివారం వరంగల్ పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జరుపుకునే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే పేదలకు సంక్షేమ పథకాలు అమలు అయ్యాయని, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ పార్టీ మళ్ళీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు.

2లో

# జిపిలో మౌలిక సమస్యలు పరిష్కరించాలి : సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా



3లో

సూర్య
www.suryaa.com
గురువారం 17, ఏప్రిల్ 2025

# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలి

మొదటి పేజీ తరువాయి




ముందుగా జాతీయ రహదారులు, ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్, ట్రాన్స్‌పోర్ట్, పోలీస్, రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి రహదారి ప్రమాదాలు జరిగేందుకు ఆస్కారం ఉన్న గుర్తించిన ప్రదేశాలలో రోడ్డు ప్రమాదాలు జరిగేందుకు గల కారణాలపై అధ్యయనం చేయాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలు జరిగిన తర్వాత ప్రాణాలు పోకుండా తక్షణమే ఆసుపత్రులకు తీసుకెళ్లేందుకు అవకాశం ఉన్న దగ్గరి రహదారులు, హాస్పిటళ్లను ఎంపిక చేయాలని తెలిపారు. అదేవిధంగా అంబులెన్స్‌లు, ట్రామా కేంద్రాలపై ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. ప్రమాదాలు సంభవించకుండా రహదారులపై సైన్ బోర్డులతో పాటు, రేడియం స్టిక్కర్లు, జీబ్రాలైన్లు, స్టాపేజీలు వంటి వాటిని ఏర్పాటు చేయాలని కోరారు. జిల్లాలో మోటార్ వాహనాల వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో రహదారి ప్రమాదాలు నానాటికి అధికమవుతున్నాయన్నారు. వాహనాలు కండిషన్ గా లేకపోవడం, అతివేగం, డ్రైవర్ల నిర్లక్ష్యం, ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించకపోవడం వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కేసులు నమోదు చేసి జైలు శిక్షలు పడేలా చర్యలు చేపట్టాలన్నారు. తరచూ ప్రమాదాలు జరిగే ప్రదేశంలో గుర్తించి వాటి నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలని. కళాశాలలు, పాఠశాలల్లో విద్యార్థులకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించేందుకుగాను ప్రమాద దృశ్యాల వీడియోలు, ఫోటోలు ద్వారా ప్రమాదానికి గురైన వారి తల్లిదండ్రులు పడే వేదనను విద్యార్థులకు అర్థమయ్యేలా తెలియజేయాలన్నారు. జిల్లాలోని రహదారుల్లో ప్రమాదకరమైన మలుపుల వద్ద అడ్డుగా ఉన్న చెట్లను తొలగించాలన్నారు. రహదారులు వెంట ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ లైన్లను గుర్తించి వాటిని తొలగించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. మున్సిపాలిటీలోని ప్రధాన కూడళ్ళలో పార్కింగ్ ప్రదేశాలను గుర్తించాలన్నారు. కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలో ట్రాఫిక్ నియంత్రణకు ఏర్పాటుచేసిన పోల్స్ మాదిరిగానే జిల్లావ్యాప్తంగా ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రహదారుల్లో ప్రమాదాల నియాత్రలకు అన్ని శాఖలు సమన్వయంగా పటిష్టమైన ప్రణాళికను రూపొందించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య శాఖ అధికారి భాస్కర్ నాయక్, జిల్లా రవాణా శాఖ అధికారి వెంకటరమణ, ఆర్ అండ్ బి ఈ వెంకటేశ్వరరావు, పంచాయతీ రాజ్ ఈ ఈ శ్రీనివాసరావు, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి,డి సి హెచ్ ఓ రవిబాబు, పాల్వంచ మున్సిపల్ కమిషనర్ సుజాత, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

మొదటి పేజీ తరువాయి



మోసపురిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చలేదని, మాయమాటలతో ప్రజలను మోసం చేస్తుందని విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించాలని అన్నారు. వరంగల్ లో బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు ప్రతి గ్రామం నుండి అధిక సంఖ్యలో కార్యకర్తలు స్వచ్ఛందంగా తరలిరావాలని మదన్ లాల్ కార్యకర్తలను పిలుపునిచ్చారు.అనంతరం వరంగల్ సభకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలొ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు దుద్దుకూరి నాగేశ్వరావు,మాజీ ఎంపీపీ మూడ్ చిట్టిబాబు,బాదావత్ బాలాజీ,యదళ్లపల్లి వీరభద్రం,గుగులోత్ ఈరు,మాజీ సర్పంచ్ లు భూక్యా రాములు,బొజ్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సమావేశానికి హాజరు కాని బిఆర్ఎస్ ముఖ్య నేతలు

మండల కేంద్రంలో మదన్ లాల్ నిర్వహించిన కార్యకర్తల సమావేశానికి బిఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు యల్లంకి సత్యనారాయణ,భద్రాద్రి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి లకావత్ గిరిబాబు,మండల పార్టీ మాజీ అధ్యక్షులు చావా వెంకట రామారావు ఇతర ముఖ్య నాయకులు సమావేశానికి హాజరు కాకపోవడం పలు చర్చలకు దారితీసింది.మాజీ ఎమ్మెల్యేకు పైన పేర్కొన్న నాయకులతొ అభిప్రాయ భేదాలు తారాస్థాయికి చేరాయని,వారి మధ్య సఖ్యత కుదరడం లేదని సమావేశానికి హాజరైన కార్యకర్తలు,ప్రజలు చర్చించుకుంటున్నారు.దీంతో వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీలో అంతర్గత విభేదాలు బహిర్గతమయ్యాయి.

# అస్తవ్యస్తం...





మొదటి పేజీ తరువాయి

ఇదిలా ఉండగా కొన్ని గ్రామాల్లో అర్ధరాత్రి పూట నిర్మాణాలు చేపట్టడం స్థానిక ప్రజలకు అసహనాన్ని కలిగిస్తుంది. సిసి రోడ్ల నిర్మాణాలు చేపట్టేటప్పుడు తప్పనిసరిగా పంచాయతీరాజ్ శాఖ మండల అధికారులు అక్కడ ఉండి ప్రమాణాలు చూసుకోవలసిన బాధ్యత వారిపై ఉంది. కానీ ఏ గ్రామాల్లో నిర్మాణం చేపట్టిన అక్కడ అధికారులు ఉండకుండా కేవలం సదరు గుత్తేదారులకు అప్పజెప్పి వెళ్ళిపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది.

## నామమాత్రంగా మారిన క్వాలిటీ కంట్రోలింగ్

గ్రామాల్లో అభివృద్ధి పనులను పర్యవేక్షించాల్సిన బాధ్యత మండల పంచాయతీరాజ్ అధికారులతో పాటు క్వాలిటీ కంట్రోలింగ్ అధికారులు కూడా ఉంటుంది . కానీ సదరు మండల ఏఈ కనీసం అటువైపు చూడకుండా కేవలం కార్యాలయానికి పరిమితమయ్యారనే విమర్శలున్నాయి.అదేవిధంగా ఆ పనులను పర్యవేక్షించాల్సిన సదరు క్వాలిటీ కంట్రోల్ అధికారులు సైతం మండల ఏఈ బాటలోనే నడుస్తున్నారని అంటున్నారు. ఈ సంవత్సరం మండలానికి కేవలం సిసి రోడ్లు నిర్మాణానికి ప్రభుత్వం 13 కోట్ల రూపాయలను వెచ్చించింది . కానీ ఆ నిధులను సద్వినియోగ పర్చకుండా కేవలం నామమాత్రంగా సిసి రోడ్లు నిర్మాణం చేపడుతున్నారు.ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా రాత్రిపూట పనులు చేసి మమ అనిపిస్తున్నారు. ఈ విషయంపై స్థానిక ప్రజానికం సదరు కాంట్రాక్టర్ను ప్రశ్నించిన వారిపై దౌర్జన్యానికి దిగి ఇస్టా నుసారం మాట్లాడటం శోచనీయం.

ప్రభుత్వ నిబంధన ప్రకారం సిసి రోడ్డు నిర్మాణం చేపట్టేటప్పుడు తప్పనిసరిగా ఆ రోడ్డు నిర్మాణం లెవెలింగ్ చేసుకోవాల్సి ఉంటుంది అదేవిధంగా నిర్మాణ చేపట్టేటప్పుడు కింద బ్లాక్ షీట్ ఏర్పాటు చేసి దానిపైనే సిసి రోడ్డు నిర్మించాల్సి ఉంది. ఆ రోడ్డు నిర్మాణం వెడల్పును దృష్టిలో ఉంచుకొని సిసి రోడ్డు నిర్మాణం చేసే విధంగా ఉండాలి. కానీ ఆ విధంగా నిర్మాణం చేపట్టకుండా తాత్కాలికంగా రోడ్డు నిర్మిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అదేవిధంగా వెడల్పు పొడవు నిబంధన ప్రకారం పొడవు వెడల్పు ఏ విధంగా నిర్మాణాలు చేపట్టారు ఆ విధంగా చేపట్టకుండా నిర్మాణాలు వేగవంతంగా చేపడుతున్నారు. ఈ విధంగా మండల పరిధిలోని బారుగూడెం,గుర్రాలపాడు ,ఆరెంపల, తీర్థాల పోలిశెట్టి గూడెం మంగళగూడెం తదితర గ్రామాల్లో చేపట్టిన ఎ సిసి రోడ్డు నిర్మానాల్లో సైతం అధికారులు నాణ్యత ప్రమాణాలు పాటించకుండా గాలికి వదిలేశారు. ఈ విషయంపై, పై అధికారులకు సమాచారం అందిస్తామని స్థానిక ప్రజలు మండల అధికారులకు చెప్పినప్పటికీ నా రూటే సపరేటు అన్నట్టుగా ఆయన మీ ఇష్టం అన్నట్లుగా వ్యవహరిస్తున్నాడు. పనుల నాణ్యత ప్రమాణాలను పరీక్షించాల్సిన క్వాలిటీ కంట్రోల్ అధికారులు నిమ్మకు నిరుత్తినట్లుగా వ్యవహరిస్తున్నారు. ఇందుకు తగ్గ ఉదాహరణ సంవత్సరం క్రితం నిర్మించిన సిసి రోడ్లు నాణ్యత ప్రమాణాలు పరీక్షించకుండా కాలయాపన చేస్తున్నారు. ఖమ్మం రూరల్ లో సిసి రోడ్ల నిర్మాణం ఈ విధంగా ఉంటే జిల్లా సుదూర గ్రామాల్లో చేపడుతున్న అభివృద్ధి పనుల మాటేంటి అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సాధించవలసిన అవసరం ఎంతైనా ఉంది.

## పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పరిశీలిస్తాం : పీఆర్ ఏఇ

ఈ విషయమై పంచాయతీరాజ్ ఏఈ ని వివరణ అడగ్గా క్వాలిటీ కంట్రోల్ అధికారులకు సమాచారం ఇచ్చాం..

ఈ సంవత్సరం ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో అభివృద్ధి పనులు చేపట్టాం.. వాటి విషయంపై క్వాలిటీ కంట్రోల్ అధికారులకు సమాచారం ఇచ్చాం.. వచ్చిన వెంటనే నాణ్యత ప్రమాణాలను పరిశీలించి బిల్లులు మంజూరు చేస్తామని చెప్పారు.

# 50 తునికాకుల కట్టకు రూ 5 లు ధర చెల్లించాలి

### కల్లాల లో ఇతర పనులకు గత మీద అదనంగా 25 శాతం పెంచి ఇవ్వాలి

### సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ నేతలు



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) –** జిల్లాలో అటవీప్రాంతాల అంతటా తునికాకు సేకరణకు చర్యలు వెంటనే ప్రభుత్వం చేపట్టాలని, 50 తునికాకుల కట్టకు రూ 5 లు ధర చెల్లించాలని, గత పెండింగ్లో ఉన్న బోనస్ లను వెంటనే కార్మికులకు ఇవ్వాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ నేతలు డిమాండ్ చేసారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యం పాల్వంచలో మండల కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మార్వో కార్యాలయం వద్ద బుధవారం ధర్నా నిర్వహించి మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యవర్గ సభ్యుడు నూపా భాస్కర్, జిల్లా నాయకులు కల్లూరి కిషోర్ మాట్లాడుతూ ఈ సంవత్సరం వేసవి కాలంలో రాష్ట్రంలో జిల్లా ఏజెన్సీ ప్రాంతంలో ఏ పని దొరకని వేసవి సమయంలో తునికాకు సేకరణ పనులను చేపట్టడం ద్వారా ఆదివాసీలు ఇతర పేదలు ఆరు లక్షల మందికి ఉపాధిని కల్పించడానికి మంచి అవకాశం ఉన్నదన్నారు. తునికాకు ఏజెన్సీ ప్రాంతంలో సహజమైన అటవీ ఆదాయ వనరు అని దీనికోసం ప్రభుత్వానికి ప్రత్యేకంగా పెట్టుబడి అవసరం ఉండదన్నారు. ఉత్పత్తి అయిన ఆకును సకాలంలో సేకరించుటకు ప్రభుత్వం పూనుకుంటే ప్రజలకు చేతినిండా పని లబిస్తుందని ఆదాయం వస్తుందన్నారు. ఈ పనులు చేపట్టడం ద్వారా ఏజెన్సీలో లక్షలాదిమందికి ఉపాధి లభించడమే కాకుండా బయట ప్రాంతాల్లో ఉన్న బీడీ వర్కర్స్ ఏడు లక్షల మందికి ఉపాధి కలుగుతుందని అన్నారు. తునికాకు పై వచ్చే లాభాలను ఆకు సేకరణ కార్మికులకు బోనస్ గా చెల్లిస్తామని గత ప్రభుత్వం ఉమ్మడి రాష్ట్రంలో ప్రకటించింది కానీ అమలు మాత్రం సరిగ్గా జరగటం లేదు బాగా నిర్లక్ష్యంగా ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని ఇదుకు అనేక కొర్రీలు పెడుతున్నాయని అన్నారు. బోనస్ లు ఇస్తామని నిర్ణయించి బోనస్ ను సంవత్సరాల తరబడి ఆకు సేకరణ కార్మికులకు నాలుగు సంవత్సరాలుగా 18 కోట్ల రూపాయలు ఇవ్వకుండా తెలంగాణ ప్రభుత్వం అన్యాయం చేసిందన్నారు. కొన్ని సమయాల్లో జంతు దాడులు, వడదెబ్బకు గురై చనిపోతున్నారని ఇలాంటివారి యెడల ప్రభుత్వం శ్రద్ధ పెట్టి రక్షణ చర్యలు చేపట్టాలని, బీమా సౌకర్యం కల్పించాలని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో 14 జిల్లాలలో 196 తునికాకు యూనిట్లు ఉన్నాయని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 29 యూనిట్లు నడపాలని ప్రభుత్వం నిర్ణయించింది కానీ తునికాకు సీజన్ సక్రమంగా నడుపుటకు వేగవంతంగా చర్యలు చేపట్టడంలో కార్మికులకు ఆసక్తి కలిగించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పాల్వంచ పట్టణ కార్యదర్శి రాయపాటి వెంకటేశ్వరరావు మండల నాయకులు కుంజా భాస్కర్ టియుసిఐ కే వేలుపుల రమేష్ కారం యర్రయ్య కీసరి కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

# బిల్లుడుతండాలో పోషణ పక్వడా కార్యక్రమం నిర్వహణ

**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** టేకులపల్లి మండలం బొమ్మనపల్లి సెక్టార్ బిల్లుడుతండ గ్రామ పంచాయతీలోని బిల్లుడుతండ అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్వడ భాగంలో బుధవారం టేకులపల్లి ప్రాజెక్టు సిడిపిఓ మంగతార ఆధ్వర్యంలో పోషణ పక్వడ కార్యక్రమం నిర్వహించారు. సీమంతాలు, అన్న ప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ యశోదమ్మ, అంగన్ వాడి టీచర్స్ సరోజ, విజయలక్ష్మీ, పద్మ, విజయ, రమణశ్రీ, రోజ, సరోజ, అంగన్ వాడి వర్కర్లు నీల, బద్రి పాల్గొన్నారు.



# జీవో నెంబర్ 76ను పునరుద్ధరించాలి

### తహసిల్దార్ కి వినతి పత్రం అందజేసిన సిపిఐ ఎంఎల్ మాస్ లైన్



ఇల్లందు టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) – ఇల్లందులో జీవో నెంబర్ 76 ఇండ్ల క్రమబద్ధీకరణ జీవోనుపునరుద్ధరించాలని, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఇల్లందు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం డిప్యూటీ తహసిల్దార్ కి వినతి పత్రం అందజేశారు. టియుసిఐ యూనియన్ జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఇల్లందు పట్టణ కార్యదర్శి పాయం వెంకన్న పాల్గొని మాట్లాడుతూ సింగరేణి ప్రాంతాలలో ఇళ్ల పట్టాలు గానీ రిజిస్ట్రేషన్, లేని పరిస్థితి నుండి గత ప్రభుత్వం జీవో నెంబర్ 76 ద్వారా ఇల్లందు పట్టణంలోని ఇండ్ల యజమానులు ఆన్లైన్ చేసుకొని కొంతమంది పట్టాలు పొందినారని, ఇంకా మిగిలిపోయిన వారు చాలామంది డీడీలు కట్టి ఉన్నారని వారికి కనబద్దీకరణ పట్టాలు తీసుకునే అవకాశం లేకుండా పోయిందని వారు ఆవేదన చెందారు. జిల్లా అధికారులు ఎమ్మెల్యే జోక్యం చేసుకొని 76 జీవో కి దరఖాస్తు చేసుకున్న వారందరికీ రెవెన్యూ వారి ద్వారా ఇళ్ల పట్టాలు, ఇచ్చి రిజిస్ట్రేషన్ చేసుకునే విధంగా ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య జిల్లా మంత్రుల ద్వారా ముఖ్యమంత్రి తో మాట్లాడి, జీవో 76ను పునరుద్ధరించే విధంగా చూడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ నాయకులు, ఎస్ డి రంజాన్, వేముల గురునాథం, కొత్తపల్లి రఘు, టియుసిఐ ఇల్లందు ఏరియా కార్యదర్శి మల్లెల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# రైతుల అభ్యంతరాలను పరిగణంలో తీసుకొని భూసేకరణ

### స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జే కార్తీక్



చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)– సీతారామ ప్రాజెక్టు మెయిన్ కాలువ నుండి పంట కాలువల నిర్మాణం కోసం భూసేకరణ పై రైతుల అభ్యంతరాలను అభిప్రాయాలను పరిగణంలో తీసుకుంటామని సీతారామ ప్రాజెక్టు లిఫ్ట్ ఇరిగేషన్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జే కార్తీక్ స్పష్టం చేశారు. బుధవారం చంద్రుగొండ, మద్దుకూరు, తిప్పనపల్లి, గ్రామపంచాయతీ కార్యాలయంలో జరిగిన గ్రామసభల్లో ఆయన పాల్గొని మాట్లాడారు చంద్రుగొండ మండలంలో పంట కాలువల నిర్మాణం కోసం 547 – 07 ఎకరాల భూసేకరణ చేయాల్సి ఉందన్నారు. ప్రభుత్వం మార్కెట్ ధర ప్రకారం నాలుగు రెట్లు అధికంగా నష్టపరిహారం చెల్లించడం జరుగుతుంని తెలిపారు. రైతులకు నష్టం జరగకుండా భూసేకరణ చేస్తామన్నారు. రైతులు నిర్భ్యంతరంగా తమ అభ్యంతరాలను అధికారులకు తెలియజేయాలని కోరారు. సభలో సీతారామ ప్రాజెక్టు ఇరిగేషన్ డిఈ స్థానిక అధికారులు పాల్గొన్నారు.

# ఇంటిపట్టాల హామీ ఏమైంది?

### ఇంటి పట్టాల పంపిణీ ప్రక్రియ వెంటనే ప్రారంభించాలి..?

### జేబీపీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్




కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)– జీ.ఓ.నెం 76 ద్వారా ఇంటి పట్టాల కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతీ ఒక్కరికీ ఎన్నికల సమయంలో ఇంటి పట్టాలు ఇస్తానని ఎంఎల్ఏ ఇచ్చిన హామీ ఏమైందని జైభీమ్ రావ్ భారత్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ కార్యదర్శి యెర్రా కామేష్ ప్రశ్నించారు. బుధవారం పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొత్తగూడెం పట్టణంలో ఎన్నో ఏళ్ళుగా నివాసముంటున్న వారికి యాజమాన్య హక్కులు కల్పించాలనే ఉద్దేశంతో గత ప్రభుత్వం జీ.ఓ.76 ప్రవేశ పెట్టగా సుమారు 2 వేల మందికి పైగా దరఖాస్తులు చేసుకున్నారన్నారు. దరఖాస్తుతో పాటు డబ్బులు కూడా కట్టారని ఎన్నికల కోడ్ అమలులోకి రాగానే పట్టాల పంపిణీ ప్రక్రియను నిలిపివేశారని ఎన్నికలు జరిగి 16 నెలలు దాటినా నేటికీ పట్టాల పంపిణీ ప్రక్రియ ప్రారంభికపోవడంతో ఇల్లులు కొనుగోలు,అమ్మకాలు జరగక ప్రజలు ఆర్థికంగా నానా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఇంటి పట్టాలు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జున రావు,జిల్లా ఉపాధ్యక్షుడు మాలోత్ వీరు నాయక్,వంగా రవిశంకర్, నున్న శివ చౌదరి,పూణెం మురళి తదితరులు పాల్గొన్నారు.

# జిపిలో మౌలిక సమస్యలు పరిష్కరించాలి : సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా





ఇల్లందుటౌన్, సూర్య (మేజర్‌న్యూస్)– సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఇల్లందు మండలం పార్టీ శాఖల ఆధ్వర్యంలో సిఎస్పీ బస్తీ, సుభాష్ నగర్, ఇందిరా నగర్ గ్రామపంచాయతీలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిఎస్పీ బస్తీ గ్రామపంచాయతీ కార్యాలయం ముందు గ్రామపంచాయతీ వాసులతో బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమాని ఉద్దేశించి సిపిఎం జిల్లా నాయకులు అబ్దుల్ నబీ, మండల కార్యదర్శి ఆలేటి కిరణ్లు మాట్లాడుతూ గ్రామపంచాయతీలో ఉన్నటువంటి నివాసులు మౌలిక వసతులకు నోచుకోక లేచిన దగ్గర నుండి చాలా ఇబ్బందులకు గురవుతున్నారని, ప్రభుత్వం ప్రకటించిన పథకాలు రేషన్ కార్డులు, పెన్షన్లు, కొత్త పెన్షన్లు రావట్లేదని,ఇందిరమ్మ ఇల్లు గ్రామసభలో వచ్చినటువంటి పేర్లు కొంతమందికి వచ్చాయని, మరి కొంతమందికి అధికార పార్టీ వారికే ఇందిరమ్మ ఇండ్ల పేర్లు వచ్చాయని, ప్రభుత్వం వెంటనే స్పందించి పార్టీలకు అతీతంగా అర్హత ఉన్న వాళ్లకు సంక్షేమ పథకాలు ఇండ్ల నిర్మాణం చేసి ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పంచాయతీలో ఉన్నటువంటి సమస్యలు పరిష్కారం కాకపోతే రానున్న కాలంలో సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా పోరాటాలకు సిద్ధమవుతామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. దేవులపల్లి యాకయ్య నగర్ లో పలు దఫాలుగా సమస్య లు విన్నవించుకున్నప్పటికీ ప్రభుత్వం, అధికారులు పట్టించుకోక నిర్లక్ష్యంగా ఉన్నారని అన్నారు. త్రాగు నీరు సరఫరా చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు తాళ్లూరి కృష్ణ, మన్నెం మోహన్ రావు, మాదారపు వెంకటేశ్వర్లు, వజ్జ సురేష్, దర్గయ్య, సంతోష, వెంకన్న, సుజాత, హుస్సేన్, వీరభద్రం, నీలారాణి, భవాని, జ్యోతి, పాషా తదితరులు పాల్గొన్నారు.

# ప్రైమరీ పాఠశాలల మరమ్మతులకు రూ 83 లక్షలు మంజూరు

### పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

### వచ్చే విద్యా సంవత్సరానికి విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూస్తాం



చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)– చంద్రుగొండ మండల వ్యాప్తంగా ఉన్న 17 ప్రైమరీ పాఠశాలల్లో రిపేర్ మరమ్మత్తుల కోసం రూ 83 లక్షల నిధులు మంజూరు చేయడం జరిగిందని అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ తెలిపారు. బుధవారం శాసనసభ్యులు జారె ఆదినారాయణ చంద్రుగొండ మండలంలో మీ ఊరిలో మీ బడిలో మీ ఎమ్మెల్యే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ బడిబాట కార్యక్రమంలో భాగంగా వచ్చే విద్యా సంవత్సరానికి పాఠశాలలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు మండలంలో ఉన్న 17 ప్రైమరీ పాఠశాలల్లో రిపేర్ మరమ్మత్తుల కోసం రూ 83 లక్షల 40 వేలు మంజూరు చేయడం జరిగిందన్నారు. ముఖ్యంగా పాఠశాలలో మంచినీటి సౌకర్యం, ఎలక్ట్రానిక్ వర్క్స్, విద్యార్థిని విద్యార్థులకు టాయిలెట్స్, రిపేర్ కోసం ఈ నిధులను ఉపయోగిస్తారన్నారు. అందులో భాగంగా ఈరోజు పనులను ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ పనులన్నీ ఈ విద్యా సంవత్సరానికి పూర్తయ్యేలా ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందన్నారు. అలాగే పనులు పూర్తవ్వగానే మరోసారి పరిశీలించి ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే వాటిని కూడా వెంటనే నిధులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటుకు దీటుగా నడిపించడం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ తీసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బి సంధ్యారాణి, ఎంపీడీవో బయ్యారపు అశోక్, మండల విద్యాశాఖ అధికారి ఎస్ సత్యనారాయణ, మండల అధ్యక్షుడు దారం గోవిందరెడ్డి, జిల్లా నాయకులు మాలోత్ బోజ్యా నాయక్, దిశా కమిటీ సభ్యులు బొర్రా సురేష్, నియోజకవర్గ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి ఫజల్ బక్షి, ఎస్డి రసూల్, రామారావు, కృష్ణవేణి, కృష్ణంరాజు, పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతి వేడుకలు విజయవంతం

### కలెక్టర్ జితేష్ వి పాటిల్ ను సన్మానించిన జయంతి ఉత్సవ కమిటీ, దళిత సంఘాలు



కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్‌న్యూస్)– భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని పోస్ట్ఆఫీస్ అంబేద్కర్ సెంటర్‌లో బాబాసాహెబ్ డా.బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ప్రభుత్వ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ క్రమంలో బాబాసాహెబ్ భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలని అత్యంగా ఘనంగా నిర్వహించుటకు పూర్తి సహాయ సహకారాలు అందించిన జిల్లా కలెక్టర్ జితేష్.వి.పాటిల్ ను అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ, దళిత సంఘాలు ఆధ్వర్యంలో శాలువ,గజ మాలతో బుధవారం ఘనంగా సన్మానం చేశారు.ఈ సందర్భంగా టిపిసిసి రాష్ట్ర బాధ్యులు జేబి.శౌరి, దళిత సంఘల నాయకులు మాట్లాడుతూ కొత్తగూడెం జిల్లాలో గతంలో ఎన్నడూ లేనివిధంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా వందలాది మందితో కొత్తగూడెం పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ అంబేద్కర్ సెంటర్ లోఈ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. రూ 8 లక్షలతో సింగరేణి సీఅండ్ఎండి బలరాం నాయక్ తోడ్పాటుతో బాబాసాహెబ్ అంబేద్కర్ కి నిచ్చెనను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదే విదంగా అంబేద్కర్ భవన్ కి నిధులు కేటాయించి సంఘాల ద్వారా అంబేద్కర్ భవన్ ను ఉపయోగాలలోకి తేవాలని ఈ సందర్భంగా వక్తలు కోరారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర బాధ్యులు జేబీ శౌరి,కూసపాటి శ్రీనివాస్ మాదిగ, మధుసూదన్ చిన్ని, మంద హనుమంతు, తాండ్ర వెంకటేశ్వర్లు, హై కోర్టు న్యాయవాది యెర్రా కామేష్, కాకెళ్ళి సైమన్, బొమ్మెర శ్రీనివాస్, సబ్బారావు నాగేందర్(బుజ్జి), చదలవాడ సూరి, కూరపాటి రవీందర్, మందా సాంబయ్య, గద్దం రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# బాబాను పరామర్శించిన దిండిగాల రాజేందర్



ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)– ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డుకు చెందిన భారత రాష్ట్ర సమితి కార్యకర్త బాబా కొద్ది రోజుల క్రితం ప్రమాదవశాత్తు గాయపడగా బుధవారం భారత రాష్ట్ర సమితి ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యవస్థాపక సభ్యులు దిండిగాల రాజేందర్ ఆయన స్వగృహానికి వెళ్లి పరామర్శించి యోగక్షేమాలు తెలుసుకున్నారు. వారితో పాటు ఇల్లందు పట్టణ మైనార్టీ నాయకులు ఎస్.కె.సర్దార్, టౌన్ ఉపాధ్యక్షులు అబ్దుల్ నబి , మండల నాయకులు దేరంగుల పోశం , యూత్ నాయకులు గిన్నారపు రాజేష్ , లలిత్ పాసి తదితరులు ఉన్నారు.

## ఐఎన్‌టిఎస్ఓ ఎగ్జామ్స్‌లో సత్తా చాటిన శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు



**లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) -** మండలంలోని శ్రీ చైతన్య స్కూల్ లోని విద్యార్థులు ఇటీవల నిర్వహించిన ఐఎన్‌టిఎస్ పరీక్షల్లో ప్రతిభ చాటారు. 2024-25 విద్యా సంవత్సరానికి గాను ఈ పరీక్షల్లో పాఠశాల నుండి మొత్తం 102 మంది విద్యార్థులు పాల్గొనగా, అందులో మొదటి బహుమతి పోలిశెట్టి మోక్షిత్ కి ట్యాబ్ అందజేశారు. విద్యార్థులు గ్రాండ్ ప్రైజులు , 93 మంది విద్యార్థులు గోల్డ్ మెడల్స్, మెరిట్ సర్టిఫికెట్లు, ప్రత్యేక బహుమతులు గెలుచుకున్నారు. ఈ విజయంతో పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో తమ ప్రతిభను చాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి ఏజీఎం అకడమిక్ కోఆర్డినేటర్ వెంకట్, మాధవి, జయశ్రీ లు పాల్గొని విద్యార్థులకు బహుమతులు అందజేసారు. ఈ విజయాన్ని పురస్కరించుకొని పాఠశాల యాజమాన్యం తరఫున చైర్మన్ మల్లంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీ విద్య, ప్రిన్సిపాల్ డా. కె. జనార్దన్, డీన్ కోటేశ్వరి, ఇంచార్జ్ మాధవి ,విజయలక్ష్మి, ఇతర బోధన సిబ్బంది విద్యార్థులను అభినందించారు. విద్యార్థుల కృషితో పాటు ఉపాధ్యాయుల మార్గదర్శనం, తల్లిదండ్రుల ప్రోత్సాహమే ఈ విజయం సాధ్యమైందని పాఠశాల యాజమాన్యం హర్షం వ్యక్తం చేసారు.

## స్కావెంజర్లకు పెండింగ్ వేతనాలను చెల్లించాలి

### ఎంపీఓ కు వినతిపత్రం అందజేసిన ఐఎఫ్‌టియు



**ఇల్లందు టౌన్, సూర్య( మేజర్ న్యూస్) :** ఇల్లందు మండలం బొజ్జాయిగూడెం గ్రామ పంచాయతీలో పాఠశాల స్కావెంజర్లకు, స్వీపర్, బోర్ మెకానిక్,గ్రీన్ అంబాసిడర్లకు చెల్లించాల్సిన పెండింగ్ వేతనాలను చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఐఎఫ్‌టియు అనుబంధ తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం ఇల్లందు మండల పంచాయతీ అధికారి(ఎంపిఓ) చిరంజీవికి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఐఎఫ్ టియు జిల్లా అధ్యక్షులు కొక్కుసారంగపాణి, రాష్ట్ర సహాయకార్యదర్శి ఎండి. రాసుద్దిన్ మాట్లాడుతూ బొజ్జాయిగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని పాఠశాలల్లో పనిచేస్తున్న 7గురు స్కావెంజర్లకు 2023 అక్టోబర్ నుంచి 2024 జులై వరకు10నెలల వేతనాలు,గ్రీన్ అంబాసిడర్లు ఇద్దరికీ 2024 ఫిబ్రవరి నుంచి 2024జూలై వరకు 6నెలల వేతనాలు,బోర్ మెకానిక్ కు 2023డిసెంబర్ నుంచి 2024జూలై వరకు 8 నెలల వేతనాలు నేటికీ చెల్లించకపోవడంతో కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మండల అధికారులు స్పందించి పెండింగ్లో ఉన్న వేతనాలను తక్షణమే చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. లేనియెడల ఆందోళన చేపడతామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి తొగర సామెల్, ఐఎఫ్టియు జిల్లా నాయకులు రావూరి ఉపేందర్ రావు,కార్మికులు పాల్గొన్నారు.

## అంతిమయాత్ర రథం బహుకరణ





**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)-** గుండాల గ్రామపంచాయతీకి మా నాల భద్రయ్య, శాంతమ్మల జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు అంతిమయాత్ర రథం బుధవారం బహుకరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో గుండాల గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి,తాహసిల్దార్ మేకల ఇమ్మానియేల్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ ఎవరైనా గోరంత సాయం చేస్తే కొండంతగా ప్రచారం చేసుకునే ఈ రోజుల్లో సేవే మార్గం సేవే లక్ష్యం అనే నినాదంతో మానాల భద్రయ్య,శాంతమ్మల కుమారులు ముందు కొచ్చి గ్రామాభివృద్ధికి ఎనలేని సేవ చేస్తున్నారని వారి సేవలు వెలకట్టలేదని కొనియాడారు. గతంలో కూడా గ్రామపంచాయతీకి మార్చురీ ఫ్రిడ్జ్ బాక్స్ బహూకరించడం ద్వారా మారుమూల ప్రాంతంలోని ఈ ప్రాంత ప్రజలు 224 మంది ఈ ప్రిజర్ బాక్స్ ను ఉచితంగా ఉపయోగించుకున్నారన్నారు. మానాల బ్రదర్స్ గతంలో కూడా వాసవి క్లబ్ మండల ఆర్యవైశ్య సంఘం ద్వారా కరోనా కష్టకాలంలో పేదలకు అండగా నిలిచి నిత్యవసర సరుకులు పంపిణీ చేశారని ప్రకృతి వైపరీత్యాలు సంభవించి ఇబ్బందులకు గురైన గత ఏడాది సాయనపల్లి, ముత్తాపురం గ్రామ ప్రజలకు అండగా ఉండి ఎరువులు, నిత్యవసర సరుకులు పంపిణీ చేశారని వారి సేవలు మరువలేమన్నారు. ఈ ప్రాంత ప్రజలు ఇబ్బందులను చూసి ఫ్రీజర్ బాక్స్, అంతిమయాత్ర రథం ఉచితంగా బహుకరించడం గొప్ప విషయమని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగపరుచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి శ్యాంసుందర్ రెడ్డి, ఎస్సై రాజమౌళి. వ్యవసాయ శాఖ అధికారి వెంకటరమణ, మానాల బ్రదర్స్ మానాల నారాయణమూర్తి, మానాల వెంకటేశ్వర్లు, మానాల వీరన్న, మానాలప్రభాకర్, మానాల సతీష్, మానాల శ్రావణ్, మానాల ప్రణీత్, ఆర్యవైశ్య ప్రముఖులు పల్లబోతు సాయిబాబా, గౌరిశెట్టి శ్రీనివాస్, అనుములు వెంకటేశ్వర్లు, పొద్దుటూరి నాగేశ్వరరావు, కండె రమేష్, అను బాబు,బసవయ్య, మాజీ జెడ్పిటిసి వాగబోయిన రామక్క, మాజీ ఎంపీపీ ముక్తి సత్యం,మాజీ సర్పంచ్ కోరం సీతారాములు, మండలంలోని వివిధ రాజకీయ పార్టీ నాయకులు, గ్రామ పుర ప్రముఖులు, గుండాల వాసవి, ఆర్యవైశ్య సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు అండగా నిలిచిన ఎమ్మెల్యే జారె



**అశ్వారావుపేట సూర్య, (మేజర్‌న్యూస్)-** మండలంలోని మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు బుధవారం పర్యటించి అగ్నిప్రమాద బాధిత కుటుంబాలను పరామర్శించి వారికి అండగా నిలిచారు. మండలంలోని దురదపాడు పంచాయతీ పాలగుంపులో ఇటీవలే అగ్ని ప్రమాదానికి గురై మూడు ఇల్లు పూర్తిగా కాలి పోవడంతో బుధవారం అశ్వారావుపేట నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జీ, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు బాధిత కుటుంబసభ్యులకు బియ్యం, వంట సామగ్రి, నిత్యవసర సరుకులు, దుప్పట్లు, అలాగే స్థానికంగా ఉన్న పాస్టర్లు కుటుంబానికి రెండు ఇనుప మంచాలు ఏర్పాటు చేయగా వాటిని కూడా మెచ్చా చేతుల మీదుగా అందజేశారు. నష్ట పరిహారం తొందరగా అందేవిధంగా అధికారులతో మాట్లాడుతానని వారికి బరోసా కల్పించారు. సున్నంబట్టి గ్రామంలో సమ్మక్క సారలమ్మలను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు మెచ్చాని శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందేశారు. పాకలగూడెంలో నల్లని వెంకటేశ్వరరావు అనే రైతు తన 4ఎకరాల్లో మునగ పంట వేయగా ఇటీవలే కురిసిన భారీ వర్షానికి పంట నష్టం జరగడంతో ఈరోజు మెచ్చా పరిశీలించారు. వెంటనే ప్రభుత్వం మునగ రైతులను ఆదుకోవాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వెంకన్న బాబు, మాజీ ఎంపిపి జల్లిపల్లి శ్రీరామ్ మూర్తి, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు సంక ప్రసాద్, మోహన్ రెడ్డి, తాడేపల్లి రవి, బిర్రం వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సు లారీ డి తప్పిన పెను ప్రమాదం

### ఆర్టీసీ డ్రైవర్ అతివేగంగా..... మద్యం మత్తులో లారీ డ్రైవర్



**అశ్వాపురం సూర్య (మేజర్‌న్యూస్)-** మండల కేంద్రంలో స్టేట్ బ్యాంక్ సమీపంలో బుధవారం సాయంత్రం మణుగూరు నుండి కొత్తగూడెం వెళుతున్న లారీని భద్రాచలం నుండి మణుగూరు వెళ్తున్న ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ ఘటనలో ప్రయాణికులు సురక్షితంగా బయటపడడంతో ఊపిరి పీల్చుకున్నారు. ప్రధాన రహదారిపై రెండు వాహనాలు ఢీకొనడంతో సుమారు గంటసేపు ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. ఘటన స్థలానికి స్థానిక పోలీస్ అధికారులు రాకపోవడంతో ప్రజలు ప్రయాణికులు వాహనదారులు అనేక ఇబ్బందులు పడ్డారు. ఆర్టీసీ డ్రైవర్ అతివేగంగా వాహన నడపడం, లారీ డ్రైవర్ మద్యం సేవించడం ద్వారా ఈ ప్రమాదం సంభవించిందని స్థానికులు తెలియజేశారు.

## ఎస్సై ప్రవీణ్ కుమార్‌కు ఉత్తమ ప్రశంసాపత్రం



**కొత్తగూడెం క్రైమ్,సూర్య (మేజర్ న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో జరిగిన నెలవారీ క్రైమ్ సమీక్షా సమావేశంలో భాగంగా మార్చి నెలలో ఫోక్సో కేసులో నిందుతుడికి జీవిత ఖైదు తో పాటు వివిధ కేసులలో నిందితులకు శిక్షలు పడే విదంగా కృషి చేస్తూ డిసిఆర్బి నుండి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టులో పర్యవేక్షణ విధులు నిర్వహిస్తున్న ఎస్సై గడ్డం ప్రవీణ్ కుమార్ కు జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ప్రశంసాపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, డిసిఆర్బి డిఎస్పీ ఎన్ మల్లయ్య స్వామి, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ ఎం శ్రీనివాస్, డిసిఆర్బి సిబ్బంది ఎస్సై ప్రవీణ్ కుమార్ కు అభినందనలు తెలిపారు.

## ఇల్లందు ఏరియా అధిపతులతో సమీక్షా సమావేశం నిర్వహణ



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)-** ఇల్లందు ఏరియా లో జే.కే ఓ సి కోయగూడెం,నూతన జెకె ఒపెన్ కాస్ట్ కొరకు నిర్వహిస్తున్న పనులకు సంబంధించి బుధవారం స్థానిక యై.సి.ఓ క్లబ్‌లో ఏరియా జిఎం వి.కృష్ణయ్య అధ్యక్షతన సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జియం మాట్లాడుతూ జే.కే ఓ సి మరియు కోయగూడెం ఉత్పత్తి మరియు ఉత్పాదకత సకాలం పూర్తి చేయాలి అన్నారు. తరువాత నూతన జెకె ఒపెన్ కాస్ట్ నిబంధనలకు అనుగుణంగా నిర్వహిస్తున్న పర్యావరణ పనులు సకాలంలో పూర్తి చేసి ఉత్పతి మరియు ఉత్పాదకత జరిగేలగా చూడాలి సూచించారు. ఇప్పటివరకు నిర్వహించిన పనులకు సంబంధించిన పురోగతిని ఆయన అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో యస్వోటు జియం రామస్వామి ఏజీఎం ఐఈడీ గిరిధర్ రావు ఏరియా ఇంజినీరు ఆర్వీ నరసింహరాజు కోయగూడెం పి. ఓ. గోవిందా రావు జెకె. ఓసీ పి. ఓ. కృష్ణ మోహన్ డిజిఎం (పర్సనల్) జీవి. మోహనరావు డీజియం. సివిల్ రవికుమార్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## జెకె ఫైవ్ ఓసి సివిక్ టెండర్ పిలవాలి

### జిఎం కు వినతి పత్రం అందజేసిన టియుసిఐ ప్రతినిధులు .



**ఇల్లందు టౌన్, సూర్య మేజర్ న్యూస్)-** ఇల్లందు సింగరేణి జెకె 5 ఓసి సివిక్ టెండర్ పిలవాలని బుధవారం ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్,ఆర్ నం ఈ 2923, టియుసిఐ అనుబంధం ప్రతినిధి బృందం ఇల్లందు జీఎం వీసం కృష్ణయ్య కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ యాకూబ్ షావలి జిఎం తో పాల్గొని మాట్లాడుతూ నవంబర్లో టెండర్ అయిపోయిందని నాలుగు నెలలు ఎక్స్టెన్షన్ ఇవ్వడం మూలాన ఏప్రిల్ 3 తో ముగిసిందన్నారు. రెండు వారాలుగా పని లేకుండా కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని జిఎం కి వివరించారు. జిఎం జోక్యం చేసుకొని సివిల్ డీజీఎం రవికుమార్ ని పిలిచి వెంటనే టెండర్ కాల్ ఫర్ చేసి కార్మికులకు పని కల్పించే విధంగా చూడాలని డిజిఎం తెలియజేశారు. స్పందించిన జీఎం వీసం కృష్ణయ్యకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పి ఎస్ సి డబ్ల్యు యు ఆర్గనైజింగ్ సెక్రటరీ, పాయం వెంకన్న, బ్రాంచి అధ్యక్ష కార్యదర్శులు కే వెంకట వాయి, కొత్తపల్లి రఘు, సభ్యులు శ్యామల, సునీత, శామంత్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో 12 యూనివర్సిటీలో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలి






**ఖమ్మం సూర్య న్యూస్**

ఏప్రిల్ 16 ఖమ్మం నగరం తెలంగాణ రాష్ట్రంలో గత 25, 30 సంవత్సరాలు నుండి అర్హతలు కలిగి నెట్టు సెట్టు, పీహెచ్ డీ ఇతర అర్హతలు కలిగిన అధ్యాపకులుగా బోధిస్తున్న 12 యూనివర్సిటీలో ఉన్న అధ్యాపకులు అందరిని రెగ్యులర్ చేయాలని డిమాండ్ తో ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నారు తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత రాష్ట్రంలోని పాలిటెక్నికల్ డిగ్రీ,జూనియర్ కాలేజ్ వివిధ విభాగాలలో పనిచేస్తున్న అందరిని టిఆర్ఎస్ ప్రభుత్వం రెగ్యులర్ చేయడం జరిగింది కానీ తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రధాన భూమిక పోషించిన యూనివర్సిటీలను యూనివర్సిటీలో పనిచేస్తున్న అధ్యాపకులను రెగ్యులర్ చేయకుండా మోసం చేసింది కానీ కాంగ్రెస్ ప్రభుత్వం తాము అధికారంలోకి వచ్చాక కాంట్రాక్ట్ అధ్యాపకులని మా బిడ్డలుగా రెగ్యులరైజ్ చేస్తామని తన మేనిఫెస్టోలో పొందుపరిచి మాకు హామీ ఇవ్వడం జరిగింది ఆ అంశాన్ని విస్మరించి 18 నెలల నుండి ప్రభుత్వంలో ఉన్నటువంటి అధికారులు మంత్రులు అనేక మందిని దపా దఫాలుగా కలిసినప్పటికీ మాయొక్క విషయాన్ని పెడచెవిన పెడుతున్నారు ఈ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కోసం కాంట్రాక్ట్ అధ్యాపకులు అందరూ తమవంతు కృషి చేయడం జరిగింది అయినప్పటికీ ఈ ప్రభుత్వం మా పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నది కావున తక్షణమే మా భవిష్యత్తు నిర్ణయాన్ని ప్రభుత్వం తీసుకొని మమ్మల్ని అందరినీ రెగ్యులర్ చేయాలని కోరుతున్నాం డిమాండ్ చేస్తున్నాంతెలంగాణ ఖమ్మం పీజీ కళాశాల, ఫిజికల్ ఎడ్యుకేషన్ కాలేజీ అధ్యాపకులు వారి వారి పదవులకు రాజీనామా చేసి ధర్నా చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ రవికుమార్, డాక్టర్ టి. గోపి, డాక్టర్ ఎం. శ్యాంబాబు, డాక్టర్ పులి మధు, డాక్టర్ పేరెల్లి కోటి, పి. శ్రీనివాస్, రాజీవ్ రాజ్, వీరన్న, లక్ష్మీ, హరిత, రమా, మేడం రవిబాబు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి భద్రత ఎక్స్‌గ్రేషియా చెక్కు అందజేసిన పోలీస్ కమిషనర్



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ఖమ్మం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో భాధ్యతలు నిర్వహిస్తూ ఇటీవల మరణించిన ఏఎస్సై యండీ. సౌకత్ అలీ కుటుంబ సభ్యులకు రూ. 8,00,000/- భద్రత ఎక్సిగ్రేసియా చెక్కు ను శుక్రవారం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ...శాఖపరంగా ఎటువంటి సహాయ సహకారాలు అందించేందుకైన పోలీస్ అధికారులు అందుబాటులో వుంటారని అన్నారు. పోలీసు కుటుంబాలకు అన్ని విధాల ఆదుకుంటా మన్నారు. కార్యక్రమంలో %ూూ% చంద్రకళ పాల్గొన్నారు.

## భూ భారతి చట్టం పై అవగాహన సదస్సును జయప్రదం చేయండి

**పాలేరుఆర్సి/ నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ :**

ప్రజల భూ సమస్యల సత్వర పరిష్కారమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన భూ భారతి, నూతన ఆర్ ఓ ఆర్ చట్టం పై నేడు నేలకొండపల్లి మండల కేంద్రంలోని వాసవి భవన్ లో అవగాహన సదస్సు జరుగుతుందని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగే ఈ సదస్సుకు ఇతర రెవెన్యూ శాఖ అధికారులు, నిపుణులు పాల్గొని సందేహాలను నివృత్తి చేస్తారని పేర్కొన్నారు. కావున రైతు సోదరులు, భూ యజమానులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, వైస్ చైర్మన్లు, డైరెక్టర్లు తదితరులు అధిక సంఖ్యలో హాజరై సదస్సును విజయవంతం చేయాలని దయాకర్ రెడ్డి కోరారు.

## ఊరేగిస్తూ ఆంబోతుకి అంత్యక్రియలు

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**



దేవుడు ఆంబోతు అనారోగ్యంతో మృతి చెందడంతో గ్రామ పెద్దలు ఘనంగా అంత్యక్రియలు నిర్వహించారు. మండల పరిధిలోని తాళ్లపంట గ్రామానికి చెందిన ఆంబోతు గత కొంతకాలంగా అనారోగ్యానికి గురై మంగళవారం సాయంత్రం మృతి చెందింది. బుధవారం ఉదయం గ్రామ పెద్దలు గ్రామస్తులతో కలిసి ఆంబోతుని దేవుని స్వరూపంగా భావించి ట్రాక్టర్ పై గ్రామంలో ఊరేగించారు. మహిళలు నీళ్ల ఆరబోస్తా ఫలహారాలు చేశారు. మేళతాళాలతో ఊరేగింపు నిర్వహించగా మహిళలు పెద్దలు గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. కన్నీటి కన్నీటి పర్యంతో గ్రామస్తులు ఆంబోతు అంత్యక్రియలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు సూరపు రెడ్డికిరణ్ రెడ్డి ,కాకా సీతారాముల, పెద్దలు కొత్తగుండ్ల అప్పారావు, గువ్వల వెంకటరెడ్డి, మరకాల నారోత్తమ రెడ్డి, ముచెర్ల శివకృష్ణ ప్రసాదు, కాటినేని శ్రీను, పాంగళ్ల శ్రీను, దారా కృష్ణ, పరసా కన్నయ్య, గద్దల సత్యం, మెడి గోపయ్య, వెదుల్ల శివ, కాటినేని శివ, దనసరి గోపాలరావు, మల్లి జయరాం నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆడపిల్లలను ప్రోత్సహించాలి

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**



విద్య వైద్య క్రీడారంగం తదితర రంగాల్లో మహిళలు సాధించే విజయాలు అగ్రస్థానంలో ఉన్నాయని మండల ఎంపీడీవో అన్నపూర్ణ అన్నారు. ఐసిడిఎస్ కల్లూరు ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో పెనుబల్లి మండలం పెనుబల్లి గ్రామంలో చల్లపల్లి సాయి రామకృష్ణ రమ్య దంపతుల గృహంలో నిర్వహించిన మా ఇంటి మణిదీపం కార్యక్రమంలో ఎంపీడీవో పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ ఆడపిల్లలను ప్రోత్సహించాలని ఐసిడిఎస్ ఆధ్వర్యంలో భేటీ జన్మోత్సవం కార్యక్రమంలో భాగంగా న్యూ బార్న్ బేబీ సెలబ్రేషన్స్ ప్రోగ్రామును బాలింతల గృహాలకు వెళ్లి కుటుంబ సభ్యులందరినీ సన్మానించే విధానాన్ని అభినందించారు. కల్లూరు ప్రాజెక్టు అధికారిని నిర్మల జ్యోతి పెనుబల్లి మండల సూపర్వైజర్స్ రాజ్యలక్ష్మి, మల్లేశ్వరి, అనురాధ, సెక్రెటరీ, హెల్త్ సూపర్వైజర్ నాగేశ్వరరావు, ఆశా వర్కర్ లక్ష్మి అంగన్వాడీ టీచర్స్ పద్మ రాజకుమారి, కృష్ణకుమారి, ఉష, రాజేశ్వరి, లూఠదమ పలువురు పెద్దలు గ్రామస్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని సాయిరామకృష్ణ రమ్య దంపతులను సన్మానించి స్వీట్ బాక్స్ అందించి ప్రశంసా పత్రం అందజేసారు.

## మా ఇంటి మణిదీపం ఆడపిల్లకు ఆత్మీయ కానుక



**తల్లాడ సూర్య మేజర్ న్యూస్:-**

జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం మండల పరిధిలోని అన్నారుగూడెం గ్రామంలో బుధవారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మా ఇంటి మణిద్వీపం కార్యక్రమంలో భాగంగా ఆడపిల్లలకు జన్మనిచ్చిన గోనా దీప్తిని అధికారులు స్వీట్ బాక్స్,పండ్లుతో పాటు బేటి బచావో బేటి పడావో ప్రశంసా పత్రాన్ని అందించి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల ప్రత్యేక అధికారి జి శివప్రసాద్ మాట్లాడుతూ సమాజంలో మహిళలు విద్యా, ఉద్యోగ,రాజకీయ రంగాల్లో ముందుంటున్నారని,ఆడపిల్ల జన్మిస్తే భారంగా భావించకుండా బాధ్యతగా పెంచి పోషించి బంగారు భవిష్యత్తును కల్పించాలని కోరారు. ఆడపిల్ల ఉన్న ఇల్లు మహాలక్ష్మి దేవాలయం లాంటిది అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఎంపీడీవో ఏ సురేష్ బాబు,ఏ సి డి పి ఓ జి.నవ్య శ్రీ, సూపర్వైజర్ కే సత్యవతి, ఏఎన్ఎం లు విజయలక్ష్మి,రాంబాయి, పంచాయతీ సెక్రెటరీ వెంకటేశ్వర్లు, అంగన్వాడి టీచర్లు,ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగన్వాడీలో 'పోషణ్ అభియాన్'



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**

అంగన్‌వాడీలే కేంద్రంగా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యం అవుతుందని ఐసీడీఎస్ సూపర్వైజర్ పంతంగి రమాదేవి పేర్కొన్నారు. బోనకల్ గ్రామంలోని అంగన్వాడీల అధ్వర్యంలో బుధవారం పోషణ్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ అభియాన్, వంద రోజుల ప్రాముఖ్యత, వంటల కార్యక్రమం,అన్నప్రాసన ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ రమాదేవి మాట్లాడుతూ గర్భిణీలు తీసుకోవాల్సిన పోషక నియమాలను వివరించారు. ఆరు నెలలు నిండిన పిల్లలకు అన్నప్రాసన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీలు మిరియాల రమాదేవి, గుత్తా నాగమణి, కాంసాని శిరీష అన్న పోగు రత్నకుమారి, గర్భిణీలు, బాలింతలు, తల్లులు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభించిన కార్పొరేటర్ శ్రావణి సుధాకర్





**ఖమ్మం, సూర్య టౌన్ న్యూస్ :::**

ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఖమ్మం వారి ఆధ్వర్యంలో గత ఐదు సంవత్సరముల నుండి చలివేంద్రం ను దిగ్విజయంగా నిర్వహించడంలో ముందంజ లో ఉంటున్నారు. దానిలో భాగంగా

ఈ సంవత్సరం కూడా ఎన్టీఆర్ సర్కిల్లో 55 వ డివిజన్ కార్పొరేటర్ మోతారపు శ్రావణి సుధాకర్, ఆర్ట్ ఆఫ్ లివింగ్ టీచర్స్ కోఆర్డినేటర్ పి వెంకట్ తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టీచర్స్ శ్రీనివాస్ రెడ్డి, చైతన్య కిషోర్, రవి ,బాలయ్య ,నారాయణరావు ,వెంకట్ రెడ్డి , నరసింహారావు పాల్గొన్నారు.

# జిల్లా కాంగ్రెస్ నాయకులు ఆధ్వర్యంలో జిఎస్టి ఆఫీస్ ముందు ధర్నా

## – ఏఐసీసీ ఆదేశాల మేరకు పిసిసి పిలుపుమేరకు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో జీ.ఎస్టీ ఆఫీసు ముందు ధర్నా





**ఖమ్మం, సూర్య బ్యూరో:**

ఏ.ఐ.సి.సి అగ్రనేతలు సోనియా గాంధీ , రాహుల్ గాంధీ పై చార్జిషీటు దాఖలుకు నిరసనగా బీజేపీ ప్రభుత్వం పై నిరసన కార్యక్రమాన్ని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో ఖమ్మం జీ.ఎస్టీ ఆఫీస్ ఎదుట నిరసన తెలిపారు. రాహుల్ గాంధీ పై సోనియా గాంధీ పై ఈ .డి.ఇన్కమ్ టాక్స్ కేసులు బనాయించి కాంగ్రెస్ పార్టీని ఇబ్బంది పెట్టే విధంగా వ్యవహరిస్తున్న బీజేపీ పార్టీపై ఏఐసిసి ఆదేశాల మేరకు పిసిసి పిలుపుమేరకు ఈరోజు దేశవ్యాప్తంగా నిరసనలో భాగంగా నిరసన కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా ఖమ్మం నగరంలోని జీ.ఎస్టీ ఆఫీస్ ఎదుట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ,ఈ దేశంలో బీజేపీ నిరంకుశ పాలన మోడీ, షా ల అరాచకత్వం ప్రతిపక్ష పార్టీని నేరుగా ఎదుర్కోలేక మా అగ్ర నాయకుడైన రాహుల్ గాంధీ సోనియా గాంధీ పై నిరాధారమైన ఆరోపణలు చేస్తూ మీ జేబులో ఉన్నటువంటి రాజ్యాంగ సంస్థలను వాడుకొని ఈడి ఇన్కమ్ టాక్స్ లాంటివి మీ ఇంట్లో పని మనుషుల్లాగా ఉసిగొలిపి రాహుల్ గాంధీ సోనియా గాంధీ పై కేసులు బనాయించి వారిని దెబ్బతీసే విధంగా వారి వ్యవహార శైలి ఉందని ఇలాంటి సిగ్గుమాలిన రాజకీయాలకు తెర తీసే ఈ బీజేపీ ప్రభుత్వాన్ని అతి త్వరలోనే భూస్థాపితం చేయడానికి కాంగ్రెస్ శ్రేణులు దేశ ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. బీజేపీ ప్రభుత్వం మోడీ షాలు కలిసి ఈ దేశంలోని రాహుల్ గాంధీని గాంధీ కుటుంబాన్ని అభాసు పాలు చేయాలని బ్లాక్ మెయిల్ చేస్తూ ఇట్లాంటి కుటిల రాజకీయాలకు తెర తీసి ఎలక్షన్స్ వచ్చినప్పుడు గాంధీ కుటుంబంపై తప్పుడు ఆరోపణలు చేసి ఎలక్షన్లో లబ్ధి పొందాలని చూస్తున్న బిజెపికి కచ్చితంగా గుణపాఠం చెప్పే రోజు వస్తుందన్నారు.గతంలోనే ఈ కేసులోని సుబ్రహ్మణ్యస్వామి అనే అతను ఆరోపణలు చేసి కేసు వేయడం జరిగిందనీ ఆ కేసులో అన్ని విచారణలు జరిపి ఈ కేసులో ఎటువంటి తప్పులేదని ఆనాడు కోర్టు తీర్పు ఇవ్వడం జరిగిందనీ కానీ నేడు మళ్లీ అదే కేసును బీహార్ ఎలక్షన్లు దృష్టిలో పెట్టుకొని రాహుల్ గాంధీ గారిపై గాంధీ కుటుంబం పై తప్పుడు ఆరోపణలు చేస్తూ వారు లబ్ధి పొందాలని చూస్తున్నారు వారి కచ్చితంగా తగిన గుణపాఠం చెప్తామని తెలిపారు.బీజేపీ ప్రభుత్వం రాహుల్ గాంధీ కుటుంబ ఆస్తులను జప్తు చేయాలనే ఒక ఆలోచనతో వీళ్ళని ఇరుకున పెట్టాలనీ వీళ్ళు రాజకీయాలు ప్రజలకు సేవ చేయకూడదనే ఒక బలమైన దృఢ సంకల్పాన్ని పట్టుకొని ముందుకు పోతున్నారన్నారు .ఇవన్నీ తిప్పి కొట్టడానికి బీహార్ లో ఖచ్చితంగా బిజెపికి బుద్ధి చెప్తామని తెలిపారు.రాష్ట్ర గిడ్డంగుల సంస్థ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ, దేశంలోని రాహుల్ గాంధీ కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీని నిర్వీర్యం చేయాలని ఇట్లాంటి ద్వంద వైఖరి ప్రదర్శిస్తున్న బిజెపి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తామని ఇట్లాంటి ఆరోపణలు ఎన్ని చేసినా కాంగ్రెస్ పార్టీని మీరు ఏమీ చేయలేరని కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రజల కోసం పనిచేస్తుందని మీరు మాత్రం అనిల్ అంబానీ ముకేశ్ అంబానీ లాంటి కొంతమంది వ్యాపార వ్యక్తుల కోసం మీ రాజకీయ వ్యవస్థ నడుస్తుందనీ వీటన్నిటికీ తగిర బుద్ధి చెప్పే రోజు వస్తుంది రాహుల్ గాంధీని కానీ కాంగ్రెస్ పార్టీని గాని మీరేమీ చేయలేరని తెలిపారు. ఇలాంటి కేసులకు భయపడం ఈ కేసులో ఆల్రెడీ కాంగ్రెస్ పార్టీకి రాహుల్ గాంధీ కి వారి కుటుంబానికి గతంలోనే కోర్టులు క్లియరెన్స్ ఇచ్చిందని బిజెపి ప్రభుత్వం బీహార్ ఎన్నికల్లో దృష్టిలో పెట్టుకొని రాహుల్ గాంధీ పై ఎలాంటి ఆరోపణలు చేసి మీరు కాలం ఎల్లబుచ్చుకోవాలని చూస్తున్నారనీ ఖచ్చితంగా మీకు బీహార్ ప్రజలు దేశ ప్రజలు బుద్ధి చెప్తారని తెలిపారు.నగర మేయర్ పునుగొల్లు నీరజ మాట్లాడుతూ,బిజెపి ప్రభుత్వం రాహుల్ గాంధీ పై చేసిన ఆరోపణలు కచ్చితంగా ప్రజలు గమనిస్తున్నారని,మీరు రాజ్యాంగ వ్యతిరేక శక్తులు కానీ మేము రాజ్యాంగ పరిరక్షణ శక్తులమని ఈ సభాముఖంగా తెలిపారు. ఇలాంటి కేసులకు కాంగ్రెస్ పార్టీ గానీ రాహుల్ గాంధీ కుటుంబం గానీ కాంగ్రెస్ శ్రేణులు గాని భయపడరని మిమ్మల్ని ఖచ్చితంగా ఎదుర్కోవడానికి మేము ఎప్పుడు సిద్ధంగానే ఉంటాం మీరు దొంగ దారిలో మమ్ములను దెబ్బతీయాలని చూసిన ఏమాత్రం కూడా వెనకంజు వేయమని తెలిపారు. ఈ ఆరోపణలు మాకేమి కొత్త కాదు అని మీరు లబ్ధి ందాలని చూస్తున్నారనీ మీకు సరైన గుణపాఠం చెప్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో వీరితోపాటు నగర కాంగ్రెస్ కమిటి కార్యనిర్వహక అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి,ఖమ్మం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల హనుమంతరావు, ఆత్మ కమిటీ ఛైర్మన్ దిరిశాల చిన్న వేంకటేశ్వరరావు, నగర కార్పొరేటర్లు మిక్కిలినేని మంజులనరేందర్, పైడిపల్లి కవితసత్యనారాయణ, మలీదు వేంకటేశ్వరరావు, లకావత్ సైదులు నాయక్,కొప్పెర సరిత ఉపేందర్,మండడపు లక్ష్మీ మనోహర్, గజ్జల లక్ష్మీ వెంకన్న,పాకాలపాటి విజయ నిర్మల శేషగిరి, కమర్తపు మురళీ, రాపర్తి శరత్, కన్నం వైష్ణవిప్రసన్నకృష్ణ, ముస్తఫా రఫీదా బేగం,జిల్లా అనుబంధ సంఘ అద్యక్షులు కొత్తా గౌస్, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, మొక్కా శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య, మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు గజ్జెల్లి వెంకన్న, షేక్ రషీద్, నగర కాంగ్రెస్ అనుబంధ సంఘ అద్యక్షులు నరాల నరేష్, బాణాల లక్ష్మణ్, షేక్ అబ్బాస్ భేగ్, నగర కాంగ్రెస్ నాయకులు కిలారి అనిల్, దొడ్డా ప్రవీణ్ కుమార్, బొమ్మ ఉదయ్, సంపటం నరసింహరావు, షేక్ రజీ, బెజ్జం గంగాధర్, భూక్యా సురేష్ నాయక్,మహమూద్,వాసిం భాయ్,కాసిన్ని శ్రీనివాస్,జెర్రిపోతుల అంజనీకుమార్, నూకారపు వేంకటేశ్వరరావు, పర్వత శ్రీనివాస్, బోడా శ్రావణ్, కలిమెల భద్రం,పాల్వంచ కృష్ణ, విప్లవ కుమార్ పటేల్, హారిక నాయుడు,కొత్తపల్లి పుష్ప,ఉరుకొండ చంద్రిక, భవాని ప్రతిభారెడ్డి, జ్యోతి, రమాదేవి, సమీరా తదితర ముఖ్య నాయకులు,కార్యకర్తలు,అభిమానులు అత్యదిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మహేష్ బాబు ఫౌండేషన్ ద్వారా విద్యార్థులకు రూ. 30 వేలు స్కాలర్షిప్ అందజేత

### – అభినందనలు తెలిపిన మహేష్ బాబు, నమ్రత ల అభిమాన సంఘ బాధ్యులు .

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్**





సత్తుపల్లి మండలం కాకంపల్లి లో తల్లిదండ్రులను కోల్పోయిన నిరుపేద విద్యార్థులు చల్లారి ప్రదీప్ కుమార్, శ్రీ శరణ్య సూపర్ స్టార్ కృష్ణ స్కాలర్ షిప్ కుఎంపికయ్యారు. ఆ చిన్నారుల చదువు నిమిత్తం మహేష్ బాబు ఫౌండేషన్ నిర్వాహకులు నమ్రత రూ. 30 వేలు స్థానిక విశ్వశాంతి విద్యాలయానికి చెల్లించారు. ఈ సందర్భం పురస్కరించుకొని బుధవారంవిశ్వశాంతి లో జరిగిన సమావేశంలో మహేష్ బాబు, నమ్రత లకు అభిమాన సంఘ బాధ్యులు అభినందనలు తెలిపారు. ఈ చిన్నారుల తల్లి గుండె జబ్బుతో, తండ్రి మెదడు జబ్బుతో రెండేళ్ల క్రితం చనిపోయారు. సూపర్ స్టార్ కృష్ణ అభిమాన సంఘ బాధ్యులు గుమ్మడి రవికృష్ణ, కోటమర్తి వెంకటేశ్వరరావు, చల్లారి సత్యనారాయణ ల ద్వారా ద్వారా ఇటీవల విజయవాడలో జరిగిన ఓ కార్యక్రమంలో ఈ విషయం హీరో మహేష్ బాబు సతీమణి నమ్రత దృష్టికి తీసుకు వెళ్లారు. చక్కటివిద్యాబుద్ధులు నేర్పే పాఠశాలలో వీరిని చేర్పిస్తేఅందుకు అయ్యే ఖర్చును తాను చెల్లిస్తానని నమ్రత వారికి సూచించారు.ఆమె సూచన మేరకు శ్రీ శరణ్య ( 6వ తరగతి), ప్రదీప్ కుమార్( 7వ తరగతి) లను స్థానికవిశ్వశాంతి విద్యాలయంలో చేర్పించారు. ఫౌండేషన్ ద్వారా ఆ మొత్తాన్ని చెల్లించారు.ఈ కార్యక్రమంలో సృజన సాహితీ సంస్థ నిర్వాహకులు రామకృష్ణ, విశ్వశాంతి యాజమాన్యం పసుపులేటి నాగేశ్వరరావు, సత్యనారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆడపిల్లతోనే ఇంటికి పరిపూర్ణత వస్తుంది....

### -జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ డా. శ్రీజ, -మన ఇంట్లో పుట్టిన ఆడపిల్లలను, మగ పిల్లలతో సమానంగా చూడాలి.

### -రఘునాథపాలెం గ్రామంలో ఆడపిల్ల జన్మించిన తల్లిదండ్రుల ఇంటికి వెళ్లి స్వీట్ బాక్స్ అందించి, శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఇంచార్జ్ కలెక్టర్

**ఖమ్మం (సూర్య బ్యూరో):**





ప్రేమానురాగాలకు ప్రతీకైన అమ్మాయి పుడితే ఇంటికి పరిపూర్ణత వస్తుందని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు.ఆడపిల్లలు జన్మించిన తల్లిదండ్రులు భారంగా కాకుండా వరంలా భావించాలని, ఆడపిల్ల పుట్టడం అదృష్టమని తెలుపుతూ జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ రూపొందించి ప్రతి బుధవారం జిల్లా వ్యాప్తంగా జిల్లా అధికార్లచే నిర్వహించే మా పాప - మా ఇంటి మణిదీపం కార్యక్రమంలో భాగంగా రఘునాథపాలెం గ్రామంలోని వాంకుడోత్ సునీత నరేష్ దంపతులకు 19 మార్చి, 2025న రెండవ ఆడపిల్ల జన్మించిన విషయం తెలిసి, వారి ఇంటికి బుధవారం నాడు జిల్లా ఇంచార్జ కలెక్టర్ వెళ్లి పాప తల్లిదండ్రులతో పాటు కుటుంబ సభ్యులను కలిసి స్వీట్ బాక్స్, ఫ్రూట్స్, సర్టిఫికెట్ అందించి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ, మన ఆలోచనల్లో మార్పు వస్తే ఇంట్లో పుట్టిన ఆడపిల్లలకు, మగ పిల్లలతో సమానంగా చూడడం జరుగుతుందని అన్నారు. ఆడపిల్లలకు మంచి విద్య, వారి అభివృద్ధికి ప్రోత్సాహం అందజేయాలని తెలిపారు.ఆడపిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం అమ్మాయి ఆశించిన మేరకు చదువుకున్న తర్వాత ఉద్యోగం లేదా వ్యాపారంలో స్థిరపడి వారి భావాలకు గౌరవం ఇస్తూ కుటుంబ సభ్యులు తోడుగా నిలువాలని అన్నారు.స్త్రీ, పురుషుల మధ్య వ్యత్యాసం సమాజంలో తొలగించాలని, సమాజంలో ఆడపిల్ల ఆవశ్యకత ఏలాంటిదో ఇంచార్జ్ కలెక్టర్ వివరించారు.జిల్లాలో ఏ ఇంట్లో ఆడపిల్ల పుట్టినా జిల్లా అధికారులు వెళ్లి తల్లిదండ్రులకు స్వీట్ బాక్స్ ఇచ్చి, మంచి స్ఫూర్తి, తల్లిదండ్రులకు, కుటుంబసభ్యులకు శుభాకాంక్షలు అందిస్తున్నామని తెలిపారు.ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఆడపిల్లల తల్లిదండ్రుల ఇంటికి వెళ్లి జిల్లా అధికారులు స్వీట్ బాక్స్, సర్టిఫికేట్ అందించి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, జిల్లా ఉపాధికల్పన అధికారిణి ఎన్. మాధవి, అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టం అవగాహన కార్యక్రమాలను విజయవంతం చేయాలి....

**-జిల్లా ఇంచార్జి కలెక్టర్ డాక్టర్ శ్రీజ**
**-ఏప్రిల్ 17 నుంచి ఏప్రిల్ 30 వరకు భూ భారతి పై అవగాహన కార్యక్రమాలు నిర్వహణ**
**-భూ భారతి అవగాహన కార్యక్రమాల నిర్వహణ షెడ్యూల్ విడుదల చేసిన జిల్లా ఇంచార్జి కలెక్టర్**

ఖమ్మం (సూర్య బ్యూరో):
ప్రజలకు ఉన్న భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఆర్.ఓ.ఆర్. చట్టం భూ భారతిపై అవగాహన కల్పించేందుకు నిర్వహిస్తున్న కార్యక్రమాలను విజయవంతం చేయాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏప్రిల్ 17 నుంచి ఏప్రిల్ 30 వరకు ఖమ్మం జిల్లాలోని మండల కేంద్రాల్లో భూ భారతి చట్టంపై ప్రజలకు, రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమాల నిర్వహణ, షెడ్యూల్ పై విస్తృతంగా ప్రచారం కల్పించాలని, మండల కేంద్రాల్లోని ముఖ్యమైన ప్రదేశాలు, గ్రామ పంచాయతీ ఆఫీసులు, తహసిల్దార్ కార్యాలయం, పోలీస్ స్టేషన్ వద్ద



పోస్టర్స్ ప్రదర్శించాలని, కరపత్రాలను తయారుచేసి గ్రామాలలో పంచాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ తెలిపారు.ఏప్రిల్ 17 నుండి 30 వరకు ఉదయం 9.00 గంటల నుండి మ. 12.00 గంటల వరకు, మధ్యాహ్నం 2.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు నియోజకవర్గ మండల కేంద్రాల వారీగా నిర్వహించు అవగాహన కార్యక్రమాల వివరాలు:-పాలేరు అసెంబ్లీ నియోజక వర్గంలో ఏప్రిల్ 17 న ఉదయం 9.00 గంటలకు నేలకొండపల్లి మండలంలో, ఏప్రిల్ 19న ఉదయం 9.00 గంటలకు తిరుమలాయపాలెం మండలంలో, మధ్యాహ్నం 2.00 గంటలకు కూసుమంచి మండలంలో, ఏప్రిల్ 21 న ఉదయం 9.00 గంటలకు ఖమ్మం రూరల్ మండలంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహణ. ఖమ్మం అసెంబ్లీ నియోజక వర్గంలో ఏప్రిల్ 21 న మధ్యాహ్నం 2.00 గంటలకు ఖమ్మం అర్బన్ మం దలంలో, ఏప్రిల్ 22న ఉదయం 9.00 గంటలకు రఘునాథపాలెం మండలంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహణ.మధిర అసెంబ్లీ నియోజ కవర్గం పరిధిలో ఏప్రిల్ 22 న మధ్యాహ్నం 2.00 గంటలకు ముదిగొండ మండలంలో, ఏప్రిల్ 23 న ఉదయం 9.00 గంటలకు మధిర మండల లంలో, మధ్యాహ్నం 2.00 గంటలకు ఎర్రుపాలెం మండలంలో, ఏప్రిల్ 24న ఉదయం 9.00 గంటలకు చింతకాని మండలంలో, మధ్యాహ్నం 2.00 గంటలకు బోనకల్ మండలంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహణ .వైరా అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఏప్రిల్ 25 న ఉదయం 9.00 గంటలకు వైరా మండలంలో, మధ్యాహ్నం 2.00 గంటలకు ఏన్కూరు మండలంలో, ఏప్రిల్ 26 న ఉదయం 9.00 గంటలకు కొణిజర్ల మండలంలో, మధ్యాహ్నం 2.00 గంటలకు సింగరేణి మండలంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహణ.

సత్తుపల్లి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఏప్రిల్ 28 న ఉదయం 9.00 గంటలకు సత్తుపల్లి మండలంలో, మధ్యాహ్నం 2.00 గంటలకు వేంసూర్ మండలంలో, ఏప్రిల్ 29 న ఉదయం 9.00 గంటలకు కల్లూరు మండలంలో, మధ్యాహ్నం 2.00 గంటలకు పెనుబల్లి మండలంలో, ఏప్రిల్ 30న ఉదయం 9.00 గంటలకు తల్లాడ మండలంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహణ. ఇల్లందు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఏప్రిల్ 30 న మధ్యాహ్నం 2.00 గంటలకు కామేపల్లి మండలంలో భూ భారతి చట్టంపై అవగాహన కార్యక్రమాలు జరుగుతాయని, జిల్లాలోని రైతులు, భూ యజమానులు, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రజలు తమ మండలాల పరిధిలో జరిగే అవగాహన కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## భూ భారతి - కొత్త ఆర్.ఓ. ఆర్. చట్టం పై

# అధికారులు సంపూర్ణ అవగాహన కల్గివుండాలి...




**-ఇంచార్జ్ కలెక్టర్ డా. శ్రీజ**
**-రెవెన్యూ సదస్సుల ద్వారా ప్రజల్లో చట్టంపై అవగాహన**
**-భూ భారతి - కొత్త ఆర్.ఓ.ఆర్. చట్టంపై రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించిన ఇంచార్జ్ కలెక్టర్**

ఖమ్మం (సూర్య బ్యూరో):
భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టంపై అధికారులు సంపూర్ణ అవగాహన కల్గివుండాలని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు. బుధవారం ఇంచార్జ్ కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి, రెవెన్యూ శాఖ అధికారులతో భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టం పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ, భూమి హక్కుల భద్రతకు, భూ సమస్యల సత్వర పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టాన్ని అమల్లోకి తెచ్చిందన్నారు. తహశీల్దార్లు చట్టంపై పూర్తి అవగాహన కలిగి, మండల, గ్రామ స్థాయి అధికారులకు అవగాహన కల్పించాలన్నారు. తహసీల్దార్ లు వారి కార్యాలయ సిబ్బందికి చట్టంపై పూర్తి స్పష్టత వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో చట్ట అమలుకు పైలట్ ప్రాజెక్ట్ క్రింద పాలేరు నియోజకవర్గ నేలకొండపల్లి మండలాన్ని ప్రభుత్వం ఎంపిక చేసింద న్నారు. రెవెన్యూ సదస్సులు చేపట్టి, ప్రజల్లో చట్టంపై విస్తృత అవగాహన కల్పించాలన్నారు. రెవెన్యూ సదస్సుల నిర్వహణకు షెడ్యూల్ రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఎంపిడిఓ, ఎంపీవో, వ్యవసాయ అధికారులు, పంచా యతీ కార్యదర్శులను రెవెన్యూ సదస్సుల్లో భాగస్వామ్యం



చేయాలన్నారు. సదస్సులకు కనీసం 500 లకు పైగా జన సమీకరణ చేయాలని, ఫంక్షన్ హాల్, త్రాగునీరు, పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలన్నారు. ఎటువంటి సమస్యలు లేకుండా రెవెన్యూ సదస్సులు సజావుగా చేపట్టాల న్నారు. తహసీల్దార్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటుచేసి, వచ్చిన రైతులకు కొత్త చట్టానికి సంబంధించి కరపత్రాలు ఇవ్వడం, వారి సందేహాలను నివృత్తి చేయడం చేయాలన్నారు. సందేహాల నమోదుకు రిజిస్టర్ నిర్వహించా లన్నారు.వాతావరణ పరిస్థితులను గమనిస్తూ, ధాన్య కొనుగోలు లో ఇబ్బందులు తలెత్తకుండా తహశీల్దార్లు చర్యలు చేపట్టాలన్నారు. తహశీల్దార్లు వారి పరిధిలోని కొనుగోలు కేంద్రాలను సందర్శిస్తూ సమస్యలుంటే వెంటనే పరిష్కార చర్యలు చేపట్టాలన్నారు. మొక్కజొన్న కొనుగోలులో సమస్యలుంటే మార్క్ ఫెడ్ అధికారులతో సమన్వయం చేసుకొని తగుచర్యలు తీసుకోవాలన్నారు.సమావేశంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, కొత్త చట్టం, కొత్త రూల్స్ పై అధికారులు పూర్తి అవగాహన పొందాలన్నారు. చట్టాన్ని ఒకటికి రెండుసార్లు చదివి అవగతం చేసుకోవాల న్నారు. గురువారం నుండి రెవెన్యూ సదస్సులు ప్రారంభించనున్నట్లు అదనపు కలెక్టర్ అన్నారు. వ్యవసాయ, వ్యవసాయేతర భూముల సమర్థవంత నిర్వహణ చేయాలన్నారు. 2020 లో ఉన్న రికార్డుల తప్పొప్పులను సరిచేయడానికి ఫిర్యాదుదారు ఒక సంవత్సరం లోపు దరఖాస్తు చేయాలని ఈ దిశగా అవగాహన కల్పించాలని అన్నారు. చట్టంలో 11 మాడ్యూల్స్ ఇచ్చారని, ఒక్కో



మాడ్యూల్ లో 2 నుండి 3 మాడ్యూల్స్ ఉన్నాయని అన్నారు. ప్రతి మాడ్యూల్ ని క్లిస్టర్ క్లియర్ గా అర్థం చేసుకొని అమలుచేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టంపై రైతులకు అవగాహన కల్పించడంతో పాటు ఎలాంటి సమస్యలు పరిష్కారం అవుతాయనే విషయం రైతులకు సూచించాలన్నారు. కొత్త చట్టంపై రైతుల్లో ఎలాంటి అభద్రతా భావం కలిగి ఉండకూడదని, భూ భారతి ద్వారా సమస్యలు పరిష్కారం అవుతాయనే అనే నమ్మకం ప్రజల్లో కల్పించాలని తెలిపారు. వారసత్వ భూ బదలాయింపు, సాదాబైనామ భూముల పరిష్కారానికి కృషి చేయాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్, భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టంలోని కీలక అంశాలు, తప్పుల సవరణ, వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, వారసత్వ భూముల మ్యుటేషన్, ఇతర మార్గాల ద్వారా వచ్చిన భూముల మ్యుటేషన్, సాదా బైనామాల క్రమబద్ధీకరణ, పట్టాదారు పాసుపుస్తకాలు, రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ, రివిజన్ అధికారాలు, తప్పుచేసిన అధికారులపై ఎలాంటి చర్యలు, సివిల్ కోర్టుల పాత్ర, న్యాయ సహాయం, భూదార్ కార్డు, గ్రామ రెవెన్యూ రికార్డులు తదితర చట్టంలోని అంశాలను విశదీకరించి, రెవెన్యూ అధికారులకు చట్టంపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. రెవెన్యూ అధికారుల సందేహాలను అదనపు కలెక్టర్ నివృత్తి చేశారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, ఎస్డీసి ఎం. రాజేశ్వరి, ఆర్డీవోలు నర్సింహారావు, రాజేంద్ర గౌడ్, కలెక్టరేట్ ఏవో అరుణ, జిల్లాలోని మండల తహశీల్దార్లు, కలెక్టర్ కార్యాలయ సూపరింటెండెంట్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జెడ్పిటిసి బరిలో యువనేత, యువజన కార్యదర్శ షేక్ మహబూబ్ పాషా?

**-ఇటివలె బిఆర్ యస్ పార్టీ తరపున జడ్పిటిసి బరిలో వున్నట్లు బహిరంగ ప్రకటన**
**-దశబ్ద కాలంగా పార్టీ కోసం, ప్రజల కోసం కష్టపడిన వేతకు టికెట్టు దిక్కేనా**
**-జిల్లా నాయకులతో వున్నా సంబంధాలే గెలిపిస్తాయా..**

ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:
ఖమ్మంలో మధిర నియోజక వర్గం ముదిగొండ మండల బి ఆర్ ఎస్ పార్టీ జడ్పీటిసి అభ్యర్థిగా యువనేత జిల్లా విద్యార్థి సంఘం నాయకులు షేక్ పాషా వుండాలని ప్రజలు, యువత కోరుకుంటున్నారు. ఈ నేతకు యువత, పార్టీ సీనియర్ నాయకులు, కరుడు గట్టిన బి ఆర్ యస్ కార్యకర్తలు అండగా వున్నారని చర్చ జరుగుతుంది. గీతంలో యడవల్లి గ్రామంలో ఉపసర్పంచగా పని చేస్తు , పార్టీలో క్రియాశీలకంగా పని చేసినారు. మొదటి నుండి రాజకీయంగా వారి కుటుంబం వారి తాత స్వర్గీయ మైలాన మండలం లో బలమైన నాయకులు గా వుండటం



ఆకస్మాతు గా ఆయిన మరణి ంచినప్పటికి తాత బాట లో పార్టీకి విధేయుడై మాజీ జిల్లా పరిషత్ చైర్మెన్. మధిర నియోజక వర్గ ఇంచార్జి లింగాల కమల్ రాజ్ అనుచరుడుగా వుండటం జిల్లా నాయకుల తో పరిచయులు వుండటం అతనికి కలిసివస్తుంది. సిద్ధాంతాల తో కూడిన రాజకీయాల టీ పాటూ ప్రజలకోసం పని చేసి ప్రజల కష్టాలు తెలిసిన





వాడు పాషా అని అలాంటి నాయకుడనికి జడ్ పి టీ సి టికెట్ ఇవ్వాలని అతన్ని గెలిపించుకునే భాధ్యత తమదే అని పాషా అన్న యువ పైన్యం దీమా వ్యక్తం చేస్తున్నారు. దీనికి అనుగుణంగా ఇటివల పాషా కూడా జడ్ పి టీ సి బరిలో నిలుస్తాను అని బహిరంగంగా ప్రకటించారు. కాబట్ట ఆయిన కు జడ్ పి టీ సి టికెట్ ఇవ్వాలని టికెట్ ఇస్తే పాషా నీ గెలిపించుకుంటాము అని యువ సైన్యం కోరుతుంది.

# "క్రికెట్ బెట్టింగుల"పై నిఘా పెట్టండి

**- విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు, -నేరసమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**







**కొత్తగూడెం క్రైమ్, సూర్య (మేజర్ న్యూస్)-**

క్రికెట్ బెట్టింగులు, ప్రభుత్వ నిషేధిత గంజాయి అక్రమ రవాణా, ఇతర సాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పేర్కొన్నారు. బుధ వారం జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా లోని పోలీసు అధికారులందరితో నేర సమీక్ష సమావేశాన్ని నిర్వహి ంచారు. ముందుగా మార్చి నెలలో విధుల పట్ల అంకితభావంతో ఎ ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులు, సిబ్బందికి ప్రశంసాపత్రాలను అంద జేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు న్యాయం జరిగేలా సమగ్ర విచారణ చేసి, నేరస్తులకు శిక్షపడేలా పని చేయాలని అన్నారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ కృషి చేయాలని సూచించారు. పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్ వాహనాలు నిత్యం రోడ్లపై సంచరిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని, డయల్ 100 నకు ఫోన్ రాగానే సంఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు అండగా నిలబడాలని సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన అధికారులు, సిబ్బందిపై క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు. రాబోయే వేసవి సెలవులను దృష్టిలో ఁని దొంగతనాల నివారణ కోసం ప్రజలను అప్రమత్తం చేస్తూ పటిష్టమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే విధంగా ప్రవర్తించే వ్యక్తులపై ప్రత్యేకంగా ఏర్పాటు చేసి చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా ప్రజలు సైబర్ క్రైమ్స్ బారిన పడకుండా నిత్యం అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేస్తూ అప్రమత్తం చ లని సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో ఎలాంటి అలసత్వం వహించరాదని అన్నారు. మద్యం సేవి ంచి వాహనాలను నడుపుతూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వ్యక్తుల పై నిత్యం డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, ఇల్లందు డీఎస్పీ చంద్రభాను, కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్, పాల్వంచ డీఎస్పీ సతీష్ కుమార్, డీసిఆర్బీ సీఐ శ్రీనివాస్, ఐటి సెల్ ఇన్స్పెక్టర్ నాగరాజు రెడ్డి, సైబర్ క్రైమ్స్ ఇన్స్పెక్టర్ జితేందర్, సీఐలు, ఎస్సైలు, జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కోరం హయంలోనే నియోజకవర్గ అభివృద్ధి

**-రూ కోట్ల అభివృద్ధి నిధులు ఎమ్మెల్యే కోరం తెచ్చినవే -మాజీ ఎమ్మెల్యే హరిప్రియ మాటలు నీతిమాలినవి**

**- విలేకరుల సమావేశంలో దొడ్డ డానియల్, మడుగు సాంబమూర్తి.**



**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్).**

2014లో ఇల్లందు ఎమ్మెల్యేగా ఉన్న కోరం కనకయ్య అనాటి టిఆర్ఎస్ ప్రభుత్వం దగ్గర నుండి వందలాది కోట్ల అభివృద్ధి నిధులను తీసుకొచ్చారని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు డానియల్, నాయకులు బడుగు సాంబమూర్తి అన్నారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. 2014 లో ఇల్లందు ఎమ్మెల్యేగా ఉన్న కోరం కనకయ్య నియోజకవర్గ అభివృద్ధి కోసం టిఆర్ఎస్ లో చేరి వందలాదికోట్ల అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయిస్తే మేమే అభివృద్ధి చేశామని చెప్పుకోవడం సిగ్గుచేటు అని అన్నారు. సింగరేణి కార్మికులు ఇతర ప్రాంతాలకు బదిలీ కాకుండా ఆనాడు ట్రేట్ ఫిట్ మైన్ ను యధావిధిగా నడిచేందుకు కృషి చేసింది కోరం కనకయ్య కాదా అని వారన్నారు. ఇటీవల సింగరేణి యాజమాన్యం ఇల్లందులోని జెకె 5 ఓసిని మార్చి 31న బందు చేస్తామని ప్రకటించడంతో ఆవేదనకు గురి అయిన సింగరేణి కార్మికులకు అభయమిస్తూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో సిఎండి బలరాం తొ మాట్లాడి జెకె 5 ఎక్స్టెంటేషన్ చేయించిన ఘనత కృషి ఎమ్మెల్యే కోరం కనకయ్యది కాదా అని అన్నారు. 100 పడకల ఆస్పత్రి నిర్మాణం కోసం 38 కోట్ల పైబడి నిధులతో మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో శంకుస్థాపన చేయించారని, అదేవిధంగా జెకె ప్రాంతంలో ఐటిఐ ని 11 కోట్ల 67 లక్షల నిధులతో ప్రారంభించేందుకు నిధులు మంజూరు చేయించారని తెలిపారు. 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్, నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ పక్క గృహాలను నిర్మించేందుకు పనులు జరుగుతున్నాయని తెలిపారు. అంతేకాక ఒక కోటి 56 లక్షలతో స్టేడియం నిర్మాణం పనులకు నిధులు మంజూరు అయ్యాయని తెలిపారు. బుగ్గ వాగు ఆధునీకరణ కోసం రూ.13 కోట్ల 60 లక్షలు మంజూరు చేయించడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో గ్రామీణ రోడ్లు, రహదారులు, బ్రిడ్జి నిర్మాణం పనుల కోసం సుమారు రూ 180 కోట్లను మంజూరు చేయించడం జరిగిందన్నారు. ఆధునిక గ్రంథాలయానికి 1.5 లక్షలతో నిర్మాణం జరిగిందని తెలిపారు. ఏజెన్సీ ప్రాంత రైతుల కోసం కోల్డ్ స్టోరేజ్ని, విద్యార్థుల కోసం పాలిటెక్నిక్ కాలేజీని త్వరలో మంజూరు చేయించడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య పై ఆరోప ణలు చేయడం ఏమి చేయడం ఇకనైనా మానుకోవాలని వారు కోరారు. ఈ విలేకరుల సమావేశంలో ఇల్లందు మాజీ మున్సిపల్ చైర్మన్ ఎదల పల్లి అనసూయ, ఇల్లందు పట్టణ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సుదర్శన్ కోరి, ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ తాటి భిక్షం, ఇల్లందు కాంగ్రెస్ సీనియర్ పట్టణ నాయకులు బొల్లసూ ర్యం, చిల్లా శ్రీనివాస్, మచ్చ వెంకటేశ్వర్లు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ గుండంపల్లి సతీష్ నాయుడు, ఎర్ర సంగి వెంకన్న, మహమ్మద్ రఫీ పాల్గొన్నారు.

# ఆదరణ సేవ ఫౌండేషన్లో అన్నదానం





**మధిర, సూర్య మేజర్ న్యూస్:**

మధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లో ఆదరణ సేవ ఫౌండేషన్ లో దాసరి రాంబాబు లక్ష్మి కుమార్తె దాసరి ఆరాధన పుట్టినరోజు సందర్భంగా వృద్ధుల కి మతిస్థిమితం లేని వారికీ కేక్ కటింగ్ చేసి పండ్లు మిట్టయిలు పంచి అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి దాసరి రాంబాబు లక్ష్మి కుమార్తె దాసరి ఆరాధన పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఎరువుల షాపులను,గోడౌన్లు తనిఖీ చేసిన మండల వ్యవసాయాధికారులు



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:**

ఖమ్మం రూరల్ మండలంలో జిల్లా ారి, శ్రధనసరి పుల్లయ్య గోడౌన్ ప్రాంతాలను కూసుమంచి సహాయ వ్యవసాయ , శ్రీమతి బి . సరిత మరియు మండల వ్యవసాయ అధికారి, జె. ఉమా నగేష్ తో పాటు కలిసి తనిఖీ చేయడం జరిగినది. గోడౌన్ రిపోర్ట్స్ ను పరిశీలించి తగు సూచనలు చేయడం జరిగినది. తదుపరి తల్లంపాడు మరియు పెద్దతండా ప్రాం తాలలోని షాపుల యందు స్టాక్ రిజిస్టర్లను పరిశీలించడం జరిగింది. షాపుల యజ మానులకు పెస్టిసైడ్ ప్రిన్సిపల్ సర్టిఫికెట్లను క్రమం తప్పకుండా వ్యవసాయ శాఖ వారిచే అప్డేట్ చేయించుకోవాలని సూచించడం జరిగినది. ఎరువులకు సంబంధించి పిఓఎస్ యంత్రం నందు మరియు గ్రౌండ్ బ్యాలెన్స్ సమంగా ఉండాలని ఆదేశించడం జరిగినది,మండల వ్యవసాయ అధికారూలు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**

బుధవారం ఎదులాపురం మున్సిపాలిటీ, జలగం నగర్ వాస్తవ్యులు ఖమ్మం జిల్లా సీనియర్ కాంగ్రెస్ మహిళా నాయకురాలు యశోదమ్మ మనుమరాలి వివాహ కార్యక్రమం నాయుడుపేట లోని టీ సి వి రెడ్డి ఫంక్షన్ హాల్ నందు పాల్గొని నూతన వధూ వరులను ఆశీర్వదించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్. ఈ కార్యక్రమంలో వారితో పాటు ఎదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు బానోత్.భాస్కర్, కళ్లెం.శేష్ రెడ్డి,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆడపిల్లలను చదివించి ఉన్నత స్థాయిలో తీర్చిదిద్దాలి

**- మండల ప్రత్యేక అధికారి సునీల్.**



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

మా ఇంటి మణిదీపం కార్యక్రమంలో భాగంగా బుధవారం స్థానిక వెంగళరావునగర్ లోని శ్రీనివాసరావు ,కళ్యాణి కి రెండవ సంతానంగా ఆడపిల్ల జన్మించినందున, జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ఆ పాప యొక్క నానమ్మను తాతయ్యను తల్లిదండ్రులను, శాలువాతో సన్మానం చేసి స్వీటు పండ్లు అందజేసి అభినందన తెలియజేశారు. పాప పుట్టింది సందర్భంగా సర్టిఫికెట్ ను మండల స్పెషల్ ఆఫీసర్ సునీల్ రెడ్డి , సిడిపిఓ కనకదుర్గ మున్సిపల్ కమిషనర్ చేతుల మీదుగా తల్లిదండ్రులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన అధికారులు తల్లిదండ్రులతో మాట్లాడుతూ ఆడపిల్లలను చదివించి ఉన్నత స్థాయిలో ఉండేటట్టు తీర్చిదిద్దే బాధ్యత తల్లిదండ్రుకి ప్రతి ఒక్కరికి ఉంటుందని వారితోపాటు పాప తాతయ్య నానమ్మలను కూడా కోరడం జరిగింది . ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సునీల్ రెడ్డి , సిడిపిఓ కనకదుర్గ మున్సిపల్ కమిషనర్ ఐసిడిఎస్ సూపర్వైజర్ రజిని, వార్డు పెద్దలు మహిళలు , అంగన్వాడీ టీచర్లు విజయమ్మ రాణి, ఉష, , హెల్త్ డిపార్ట్మెంట్ పాల్గొన్నారు.

# జే.వి.ఆర్ ఓసి మేనేజర్ ను కలిసిన ఐ.ఎన్.టి.యు.సి బృందం

**- ఐ.ఎన్.టి.యు.సి కమిటీ నూతన సభ్యులను పరిచయం చేసిన క్రాంతి కుమార్.**

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

సత్తుపల్లి లో కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఆదేశాల మేరకు జె.వి.ఆర్ ఓసి ప్రాజెక్ట్ మేనేజర్ బెజ్జంకి రాజేశ్వరరావును కలిసిన బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతికుమార్ మరియు ఐఎన్టీయూసీ బృందం. జే.వి.ఆర్ ఓసి ఐఎన్టీయూసీ ఫిట్ సెక్రటరీ రామారావు ఆధ్వర్యంలో వివిధ కమిటీలో నూతనంగా ఎన్నుకోబడిన నాయకులు కాజా మొయినుద్దీన్ ( మైనింగ్ స్టాఫ్ ఇంచార్జ్ ) , చంద్రమౌళి ( ఓల్డ్ సిహెచ్పి ఇంచార్జ్ ) , ఆర్గనైజింగ్ సెక్రటరీలు నాగేంద్రరావు , జనగాం శ్రీనివాస్ , దావూద్ ( మైన్స్ కమిటీ ) సభ్యులను మేనేజర్ రాజేశ్వరరావు కు పరిచయం చేసిన బ్రాంచ్ సెక్రటరీ క్రాంతి కుమార్. క్రాంతి కుమార్ మాట్లాడుతూ ఉద్యోగుల పలు సమస్యలు పరిష్కరించాలని కోరారు. ముఖ్యంగా సింగరేణిలో అత్యధికంగా ఉత్పత్తి సాధిస్తున్నటువంటి జె.వి.ఆర్ ఓసి ఉద్యోగులకు ఇన్సెంటివ్ వచ్చే విధంగా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. జే.వి.ఆర్ ఓసిలో ఐ.ఈ.డి నామ్స్ ప్రకారం వివిధ డిపార్ట్మెంట్లలో మ్యాన్ పవర్ సర్దుబాటు చేయాలని కోరారు. ఉద్యోగులకు యాక్టింగ్ ఆధారంగా ప్రమోషన్స్ ఇవ్వాలని కోరారు.జే.వి.ఆర్ ఓసి అత్యధికంగా సుమారు 16 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యం నిర్దేశించిన క్రమంలో జే.వి.ఆర్ ఓసి లో నూతనంగా హెచ్.ఇ.ఎం.ఎం మిషనరీ శవల్స్ , డోజర్స్ , డంపర్లు , మోటార్ గ్రేడర్లు మరియు అత్యధిక కెపాసిటీ వాటర్ స్ప్రింక్లర్స్ తెప్పించాలని కోరారు. గత ఆర్థిక సంవత్సరం సింగరేణిలో ఎక్కడ లేని విధంగా జె.వి.ఆర్ ఓసి కి నిర్దేశించిన సుమారు 112 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించిన ఉద్యోగులకు ప్రత్యేక బహుమతులు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ జాయింట్ సెక్రటరీ నాగ ప్రకాష్ , బాలాజీ ( ఫిట్ సెక్రటరీ , కిష్టారం ఓసి ) , నాగేశ్వరరావు ( ఫిట్ సెక్రటరీ , జె.వి.ఆర్ సి.హెచ్.పి ) , జే.వి.ఆర్ ఓసి చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సుదర్శన్ , అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు కోటి , సురేష్ నాయకులు రఫీ , రషీద్ , బాలకృష్ణ , మురళి , కిషన్ రావు , పొట్టి కిరణ్ , మున్వర్ ఖాన్ , శ్రీధర్ , అప్సర్ , శేషపు శీను , రమేష్ , చెరుకు రాజు , నరేందర్ , మోసిన్ సదానందం , హరికుమార్ , తిరుపతి ఇతర ముఖ్య నాయకులు , ఉద్యోగస్తులు పాల్గొన్నారు.



# ఔదార్యం చాటుకున్న బీరవల్లి బ్రదర్స్



కల్లూరు సూర్య రూరల్ న్యూస్ ఏప్రిల్ 16 : మండల పరిధి యర్రబోయినపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామి కవేత్త బీరవల్లి శ్రీనివాసరావు, కల్లూరు మాజీ ఎంపీపీ సభ్యులు బీరవల్లి రఘు లు ఇద్దరు వారి ఔదార్యాన్ని చాటుకున్నారు వివరాల ఇలా ఉన్నాయి : యర్రబోయినపల్లి గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ బీరవల్లి అజయ్ కుమార్ ఇటీవల మృతి చెందిన విషయము పాఠకులకు విధితమే అందులో భాగంగా విషయం తెలుసుకున్న ప్రముఖ పారిశ్రామికవేత్త బీరవల్లి శ్రీనివాసరావు, కల్లూరు మాజీ ఎంపీపీ సభ్యులు బీరవల్లి రఘు వీరు ఇద్దరూ అజయ్ కుమార్ కుటుంబ సభ్యులకు రూ, 10,000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని బుధవారం వారి నివాస గృహమైనటువంటి యర్రబోయినపల్లి గ్రామంలో అందజేశారు అందుకుగాను బీరవల్లి బ్రదర్స్ కు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు ఈ కార్యక్రమంలో టి వి ఎల్ నరసింహారావు బీరవల్లి వెంకటనారాయణ వాడపల్లి లాలు కె వెంకటేశ్వర్లు బీరవల్లి సాయినారాయణ బీరవల్లి బాబు తాళ్ల నారాయణ బీరవల్లి ప్రభాకర్ కొండా శ్రీను బీరవల్లి దినాకర్ వేము నారాయణ గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# చదువుతోనే సమాజంలో మంచి గుర్తింపు

**-జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి కె.రవికుమార్**




**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**

మండలంలోని రావినూతల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కేజీబీవీ విద్యాలయం, సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాలల్లో జరుగుతున్న సమ్మేటివ్ అసెస్మెంట్ పరీక్షలను బుధవారం జిల్లా అకాడమిక్ మోనిటరింగ్ అధికారి కేశవపట్నం. రవికుమార్, మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్యతో కలిసి సందర్శించారు. విద్యార్థుల పరీక్షలు వ్రాసే తీరును పరిశీలించారు. మూల్యాంకనాల ఫలితాలను వెబ్ సైట్ నందు 20 ఏప్రిల్ 2025 వరకు పొందు పరచాలని ఆదేశించారు. ఏప్రిల్ 22న జరగనున్న పాఠశాలల్లో జరిగే తల్లిదండ్రుల సమావేశంలో తరగతుల వారీగా విద్యార్థుల ఫలితాలను ఆన్ లైన్ ద్వారా ప్రతి విద్యార్థి ప్రగతి పత్రం లను డౌన్ లోడ్ చేసుకొని తల్లిదండ్రులకు అందజేసి, విద్యార్థుల పురోగతిపై ఉపాధ్యాయులు తల్లిదండ్రులతో చర్చించాలన్నారు. అనంతరం బోనకల్ లోని స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల లోని విద్యార్థుల తరగతి గదులను, వంటగదిని పరిశీలించార. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని సూచించారు. భోజన వసతులలోని నాణ్యతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

# "ఆపరేషన్ కగార్" వెంటనే ఎత్తివేయాలి

**- ఆదివాసీలను అడవినుండి దూరం చేసే కుట్ర కేంద్రం మానుకోవాలి**

**- సుబ్లేడు, ఎం.వెంకటాయపాలెం లను మండలాలుగా ఏర్పాటుచేయాలి**

**- ప్రొఫెసర్ కోదండరాం ను క్యాబినెట్ లోకి తీసుకోవాలి**

**- విలేకరుల సమావేశంలో తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకరరావు**

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

అడవి నుంచి ఆదివాసీలను దూరం చేసే కుట్ర జరుగుతోందని, కేవలం ఇద్దరు పారిశ్రామిక వేత్తలకోసం కేంద్రం వేలాది మంది ఆదివాసుల ప్రాణాలను హరిస్తోందని, సాంప్రదాయ ఆటలాడుతూ పాటలు పాడి, వేట చేసుకుని బ్రతికే అమాయక ఆదివాసులను 'ఆపరేషన్ కగార్' పేరుతో పక్షుల్లా కాల్చి చంపుతోందని తెలంగాణ జనసమితి పార్టీ నేతలు ఆరోపించారు.ఖమ్మం నగరం లోని ఖానాపురం నూర్ రెసిడెన్సీ లో బుధవారం జనసమితి పార్టీ నేతలు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నేతలు మాట్లాడుతూ.. అడవిలో జీవించడం ఆదివాసుల హక్కు అని, అడవికి ఆదివాసులకు విడదీయరాని సంబంధం ఉందని దాన్ని ఎవరూ తుడిచి వేయలేరని కేంద్రంపై ఘాటుగా స్పందించారు. ఆకులు అలములు తింటూ వాగు వంకలతో, అడవి జంతువులతో సహజీవనం చేసి బ్రతికే అమాయక ఆదివాసి గిరిజనగూడెలను లూటీ చేపిస్తున్నారని ఇద్దరు పారిశ్రామికవేత్తల కోసం వేలాదిమంది అమాయక గిరిజనులను పిట్టల కాల్చి చంపుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. చత్తీస్ గడ్, తెలంగాణ సరిహద్దు జిల్లాల్లో రోజుకు పదుల సంఖ్యలో అమాయక ఆదివాసి గిరిజనలను మానవత్వం మరచి తినేఅన్నంలో విషం కలిపి, తర్వాత కాల్చి చంపి వేస్తున్నారని ఆరోపించారు. అడవి నుంచి ఆదివాసి గిరిజనులను దూరం చేసి అక్కడున్న అటవీ సంపద, ఖనిజ సంపదను దోచుకొని ఆదాని, అంబానీలకు కట్టబెట్టడం



కోసం ఇంతటి ఘాతుకానికి పాల్పడుతున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా ఆపరేషన్ కగారును నిలిపివేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పనిచేసి జేఏసీ చైర్మన్ గా ఉండి అసాధ్యమైనటువంటి దాన్ని సుసాధ్యం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన పెట్టిన ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ కోదండరాం సార్ ను రాష్ట్ర క్యాబినెట్ లోకి తీసుకొని విద్యాశాఖ కేటాయించాలని, తెలంగాణ ఉద్యమంలో సర్వం కోల్పోయి అక్రమ కేసుల పాలైనటువంటి ఉద్యమకారులకు జార?ండ్ రాష్ట్రంలో ఇచ్చినట్టుగానే ఎన్నికల మేనిఫెస్టో లో ఇచ్చిన హామీ మేరకు పెన్షన్, 250 గజాల ఇంటి స్థలాన్ని ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లాలో సుబ్లేడ్, ఎం.వెంక టాయ పాలెం లను మండలాలుగా ప్రకటించి సుబ్లేడు నిజాం చేతిలో హత్య గావింపబడ్డ దివంగత జర్నలిస్ట్ సోయాబుల్లాఖాన్ పేరు పెట్టాలని, వారు డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షులు ఎస్కే సర్దార్, బెల్లంకొండ నాగేశ్వరరావు, మెహబూబ్ పాషా పాల్గొన్నారు.

# డ్రైనేజీ నిర్మించండి మహాప్రభో

**వైరాసూర్యమేజర్ న్యూస్::-**




ఖమ్మం జిల్లా వైరా మున్సిపాలిటీ 9వ వార్డులో మధిర వెళ్లే ప్రధాన రహదారి పక్కన డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని స్థానికుల నిరసన చేపట్టారు నివాస ప్రాంతాల మధ్య నిలిచి పోయిన మురికి నీరు తొలగించాలని డిమాండ్ చేశారు నివాసాల మధ్య మురికి నీరు చేరటంతో దుర్వాసన దోమలమయంతో ఇబ్బందులు గురవుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు వైరా మున్సిపాలిటీ రింగ్ రోడ్డు సెంటర్ నుండి సోమవరం గ్రామం నేషనల్ హైవే రోడ్డు వరకు 12 కోట్ల రూపాయలతో నాలుగు లైన్ల రోడ్డు మంజూరు అయింది కాంట్రాక్టర్ రోడ్డు నిర్మాణం చేపట్టి సంవత్సరం గడుస్తున్న నేటికీ పనులు పూర్తి కాలేదు ప్రధాన రహదారి పక్కన గతంలో ఉన్న డ్రైనేజీని తొలగించడంతో ఆర్టీసీ బస్టాండ్ ఏరియా నుంచి మధిర రోడ్డు వైపు నుంచి వచ్చే మురికి నీరు నివాస ప్రాంతాలలో నిలిచిపోవడంతో 9వ వార్డు ప్రాంతం మురికి కూపంగా మారింది దీంతో పారిశుద్ధ్యం లోపించి స్థానిక ప్రజలు విష జ్వరాల బారిన పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు మున్సిపల్ శాఖ అధికారులు డ్రైనేజీలు నిర్మాణం చేపట్టి పారిశుద్ధ్య లోపం లేకుండా చూడాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు



సూర్య
www.suryaa.com

గురువారం 17 ఏప్రిల్ 2025

## మండలంలో పలు గ్రామాలలో రాయల పర్యటన

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ లు మండలం లోని వివిధ గ్రామాలలో బుధవారం పర్యటించారు. మండల కేంద్రంలో బుధవారం మృతి చెందిన పి.అనురాధ మృతదేహం ను సందర్శించి నివాళులు అర్పించారు.కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతిని తెలియజేశారు.ఆమె కుమారులు జర్నలిస్టులు పీ.వీ.నాగిరెడ్డి,శ్రీనివాస్ రెడ్డి లను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సొసైటీ చైర్మన్ గూడవల్లి రాంబ్రహ్మం, కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ రాయపూడి నవీన్,నెల్లూరి భద్రయ్య, బచ్చలకూరి నాగరాజు, ల అంజినీ, కడియాల నరేష్, చిదుముల జాన్రెడ్డి,లక్కం ఏడుకొండలు.జెర్రిపోతుల సత్యనారాయణ, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వున్నం బ్రహ్మయ్య,కమదన ప్రవీణ్.జర్నలిస్టు సంఘం నాయకులు పోలంపల్లి నాగేశ్వరరావు. ఎస్.నరసింహారావు ఆడెపు ఉపేందర్, సీపీఎం. నాయకులు ఏటుకూరి రామారావు,అనంతరం పైనంపల్లి ,సింగారెడ్డిపాలెం తదితర గ్రామాల్లో పర్యటించారు.పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఆందోళనలో కార్పొరేటర్ లు

**ఖమ్మం టౌన్, సూర్య న్యూస్:**





కాంగ్రెస్ అగ్ర నేతలు నేతలు ఎంపీలు రాహుల్ గాంధీ, సోనియా గాంధీ ఈ డి కేసులు బనాయించి కాంగ్రెస్ పార్టీని ఇబ్బంది పెట్టే విధంగా వ్యవహరిస్తున్న బీజేపీ పార్టీపై బుధవారం ఖమ్మం లోని ఇన్కమ్ టాక్స్ కార్యాలయం వద్ద కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఇందులో 57వ డివిజన్ కార్పొరేటర్ మహమ్మద్ రఫీదా బేగం, ముస్తఫా (కాంగ్రెస్ నాయకులు) , 50 డివిజన్ కార్పొరేటర్ రాపర్తి శరత్ కుమార్ తమ అనుచరులతో హాజరయ్యారు. పీఎం మోదీ నిరంకుశ వ్యవహారాన్ని వారు తప్పు బట్టారు. ఈ దేశంలో బీజేపీ నిరంకుశ పాలన మోడీ, షా ల అరాచకత్వం ప్రతిపక్ష పార్టీని నేరుగా ఎదుర్కోలేక కాంగ్రెస్ నేతలపై కేసులు పెడుతున్నారని మండిపడ్డారు.

## మా ఇంటి మణిదీపం'లో దంపతులకు సన్మానం

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**



మా ఇంటి మణిదీపం కార్యక్రమంలో భాగంగా తిరుమలాయపాలెం మండల పరిధిలోని కేశవాపురం గ్రామంలో అయితపోయిన మౌనిక - యుగేందర్ దంపతులను బుధవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల అధికారులు సన్మానించారు.

ఈ సందర్భంగా మండల స్పెషల్ ఆఫీసర్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ధనసరి పుల్లయ్య,ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్ మాట్లాడుతూ%ూ% సమాజంలో మహిళలు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో ముందుంటున్నారన్నారు. ఆడపిల్ల జన్మిస్తే భారంగా భావించకుండా బాధ్యతగా పెంచి పోషించి బంగారు భవిష్యత్‌ను కల్పించాలని కోరారు. ఆడపిల్ల ఉన్న ఇల్లు మహాలక్ష్మి దేవాలయం లాంటిదన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి సీతారామరెడ్డి ,ఎసిడిపిఓ ఉదయ్ శ్రీ అంగన్‌వాడీ టీచర్లు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# వేసవిలో విద్యుత్ వినియోగం తగ్గింది

### -విద్యుత్ కోతలు లేకుండా నిరంతరం సరఫరా
### -విద్యుత్ సంస్థ ఎస్.ఈ. శ్రీనివాసచారీ

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



జిల్లాలో వేసవిలో ప్రస్తుతం విద్యుత్ వినియోగం తగ్గిందని విద్యుత్ సంస్థ ఎస్.ఈ.శ్రీనివాసచారీ అన్నారు.మండలం లోని కొంగర,ముజ్జుగూడెం, ఆచార్లగూడెం ఫీడర్ లలో కొత్త బ్రేకర్ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...జిల్లాలో వ్యవసాయ కనెక్షన్లు విద్యుత్ వాడకం తగ్గటంతో జిల్లా వ్యాప్తంగా విద్యుత్ వినియోగం తగ్గిందని అన్నారు.వేసవి లో ఎలాంటి అంతరాయలు లేకుండా నిరంతరం సరఫరా చేసేందుకు అధికారులు నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు.డిమాండ్ తగ్గట్టుగానే సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.జిల్లాలో విద్యుత్ సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కారం చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం వానలు. ఈదురుగాలులు వలన స్థంబాలు పడిపోతున్నాయని పేర్కొ న్నారు.ప్రజలు సిబ్బంది అప్రమతంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ డి ఈ ఈ చింతమళ్ళ నాగేశ్వరరావు, ప్రొటెక్షన్ ఏడి వై రమేష్ కుమార్,కూసుమంచి ఏ డి ఏ కోక్య నాయక్, నేలకొండపల్లి ఏఈ కె రామారావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా "మా ఇంటి మణిదీపం"

**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్).**



.గతంలో ఆడ పిల్ల పుట్టిందంటే బారంగా భావించి అయ్యో అనే వారని అలాంటిది ఆడపిల్లే ఇంట్లో మహాలక్ష్మి అంటూ ఆకుటుభంత సంతోషంగా వుంటున్నారని ఎంపీడీఓ రోజా రాణి అన్నారు.ప్రభుత్వ ఆదేశాలు జిల్లా కలెక్టర్ సూచనల మేరకు మా ఇంటి మణిదీపం కార్యక్రమం నిర్వహిస్తున్నారు.ఈ నేపథ్యంలో ఆడపిల్లకి జన్మనిచ్చిన తల్లిదండ్రులను గౌరవించడం అనే కార్యక్రమాన్ని ఐ సి డి సి ఆద్వర్యంలో బుదవారం ఏర్పాటు చేశారు.మండలంలో ని పెద్దగోపతి గ్రామానికి చెందిన గోవింద సంధ్యారాణి కిరణ్ దంపతులకు ఇటీవల ఆడపిల్లకు జన్మనిచ్చిన సందర్భంగా కుటుంబాన్ని అభినందిస్తూ స్వీట్ బాక్స్ తో పాటు సుకన్య సమృద్ధి యోజన్, ప్రశంస పత్రం ను అడిషనల్ చైల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్ ఉషారాణి చేతుల మీదగా అందచేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మా ఇంటి మణి దీపం కార్యమ%శీ%లో భాగంగా ఆడపిల్లలను స్వాగతిస్తూ కుటుంబ సభ్యులను గౌరవించటం, బేటి బచావో బేటి పడావో అనే నినాదాన్ని కొనసాగిస్తూ మండల వ్యాప్తంగా చేయటం ఆడపిల్లలను గౌరవించడం చాలా సంతోషంగా ఉందని ప్రతి బుధవారం ఒక్కరి చొప్పున ఆడపిల్ల తల్లులకు పండ్లు స్వీట్లు, సన్మానాలు చేసుకుంటూ కార్యక్రమం కొనసాగిస్తున్నామని వారు తెలిపారు. ఆడపిల్లల సంఖ్య పెరగడం వల్ల, పురుషుల మీద ఉన్న భారం తగ్గుతుంది,అంతే కాకుండా సమాజంలో లింగ సమతౌల్యం మెరుగవుతుంది. ఆడపిల్లలు చదువు మరియు ఉద్యోగాలలో పాల్గొంటే, ఆర్థిక వ్యవస్థ పటిష్టం అవుతుంది. విద్యను ప్రోత్సహించడము వలన అక్షరాస్యత రేటు పెరుగుతుంద న్నారు.ఈ కార్యక్రమంలోగ్రామ స్పెషల్ ఆఫీసర్ డు%శీ%గ్రోత్ రాజేశ్వరి పంచాయతి సెక్రటరీ శివ అంగన్వాడీ టీచర్ గిరిజ, అలివేలు మంగ, పార్వతి, అరుణ, %ూచీవీ% పూలమ్మ, ఆశ పద్మ గార్లు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన మధిర మార్కెట్ కమిటీ చైర్మన్.

**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**



మండలంలోని మామునూరు, బనిగడ్లపాడు, జమలాపురం గ్రామాలలో ఐకెపి వారి ఆధ్వర్యంలో ప్రభుత్వం రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల కాంగ్రెస్ కమిటీతో కలిసి మదిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహరావు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని, పండించిన ప్రతీ గింజను కొనుగోలు చేస్తామన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని,ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మాత్రమే విక్రయించుకొని మద్దతు ధర పొందాలని, ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు సన్న రకం వడ్లకు 500 రూపాయలు బోనస్ ఇచ్చే విధంగా చర్యలు తీసుకున్నారన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి అలీమ్,ఎంపీడీఓ సురేందర్, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు తల్లపురెడ్డి నాగిరెడ్డి, మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్లు,యన్నం పిచ్చిరెడ్డి, జి బాబురావు,వేమిరెడ్డి అనురాధ,సొసైటీ చైర్మన్లు శీలం అక్కిరెడ్డి, మూల్పురి.శ్రీనివాసరావు,ఏపిఎం హరి నారాయణ,మండల ఉపాధ్యక్షులు శీలం శ్రీనివాస్ రెడ్డి, మైనార్టీ అధ్యక్షులు షేక్ జానీభాషా, క్లస్టర్ ఇంచార్జ్ కడియం శ్రీనివాసరావు,శీలం వెంకట రామిరెడ్డి,ఆత్మ కమిటీ డైరెక్టర్ లు పిల్లి బోసుబాబు,బాణవత్ శ్రీను,ఎస్సీ సెల్ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాసరావు, మండల నాయకులు శీలం వెంకట రామిరెడ్డి,యన్నం సత్యనారాయణ రెడ్డి, పెద్దమళ్ళ.రాంబాబు, బాణాల శ్రీనివాసరావు, దాసరి మోక్షం, తాళ్లూరి నాగరాజు, వేమిరెడ్డి వెంకటరెడ్డి,శీలం కృష్ణారెడ్డి,మారబత్తుల మోహన్ రావు, ఎదురు.కృష్ణారెడ్డి, తదితర నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా హక్కుల రక్షణ కమ్యూనిస్టుల బాధ్యత





**-ఆహారం, ఇల్లు, ఉపాధి, విద్యా, ఆరోగ్యం, పింఛన్ హక్కులుగా ఉండాలి...**

**-సీపీఐ(ఎం) 24వ మహాసభల తీర్మానాలపై పోరాటంతోనే శ్రీకాంత్ కు నివాళి**

**-ప్రతి దేశంపైనా ట్రంప్ నిర్ణయాల ప్రభావం... స్వేచ్ఛావాణిజ్యంపై ఆంక్షలు**

**- యర్రా శ్రీకాంత్ సంస్మరణ సభలో పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు**

**- ఎర్రజెండాను కాపాడిన ధీరుడు శ్రీకాంత్ : కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని**

**- బలమైన ఉద్యమాల నిర్వహణే కర్తవ్యం: రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ**









**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ప్రజా హక్కుల పరిరక్షణ కమ్యూనిస్టుల బాధ్యత అని సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు అన్నారు. మధురైలో ఇటీవల జరిగిన పార్టీ 24వ ఆలిండియా మహాసభల్లో ఆహారం, ఇల్లు, ఉపాధి, విద్యా, ఆరోగ్యం, పింఛన్లను దేశంలోని ప్రతి పౌరుని హక్కులుగా చేయాలని తీర్మానించినట్లు తెలిపారు. ఈ తీర్మానాల అమలుకు ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ హక్కులు సాధనే పార్టీ జాతీయ మహాసభలకు ప్రతినిధిగా హాజరై మృతి చెందిన యర్రా శ్రీకాంత్ కు నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఖమ్మంలోని త్రీటౌన్ బోస్ బొమ్మ సెంటర్లో పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అధ్యక్షతన బుధవారం నిర్వహించిన సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ సంస్మరణ సభకు బీవీ రాఘవులు ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. ట్రంప్ నిర్ణయాల ప్రభావం ప్రపంచవ్యాప్తంగా ఉందన్నారు. ప్రపంచ దేశాలకు 125 శాతానికి పైగా వాణిజ్యసుంకాన్ని మోపేందుకు సిద్ధమయ్యాడన్నారు. గ్రీన్ కార్డులు, హెచ్1బీ వీసాలనూ రద్దు చేస్తున్నాడని ఆందోళన వ్యక్తం చేశారు. స్వేచ్ఛావాణిజ్యంపై ఆంక్షలు తెస్తున్నట్లు చెప్పారు. పార్టీ ఆలిండియా మహాసభల్లో ఇద్దరు కామ్రేడ్స్ గుండెపోటుకు గురైనట్లు తెలిపారు. వీరిలో ఒక్కరు కేరళ మాజీ మంత్రి మణి... ఆయన కోలుకున్నారని, కానీ యర్రా శ్రీకాంత్ కోలుకుంటున్నట్టే కోలుకొని మృతి చెందటం బాధాకరమన్నారు. శ్రీకాంత్ మృతి పార్టీకి, ఆయన కుటుంబానికి తీరని లోటని నివాళి అర్పించారు. దేశవ్యాప్తంగా గడ్డుస్థితులు ఉన్న నేపథ్యంలో విస్తృతంగా ఉద్యమాలు నిర్వహించాల్సిన సమయంలో శ్రీకాంత్ లాంటి ప్రజలతో మమేకమయ్యే లక్షణం ఉన్న కమ్యూనిస్టు మన నుంచి దూరం కావటం ప్రజా ఉద్యమాలకు తీరని నష్టమన్నారు.

**లేబర్ కోడ్ ల అమలును నిరసిస్తూ మే 20న సమ్మె**

నాలుగు లేబర్ కోడ్ లను మే నెల నుంచి అమలు చేస్తామని ప్రధాని మోడీ ప్రకటిస్తున్న నేపథ్యంలో వచ్చేనెల 20న దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చామన్నారు. ఈ కోడ్ లు అమలైతే కార్మికులు తమ బెనిఫిట్స్ అన్నింటినీ కోల్పోతారని ఆందోళన వ్యక్తం చేశారు. నూతన వక్ఫ్ చట్టాన్ని నిరసిస్తూ దేశవ్యాప్తంగా ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. ఛత్తీస్ గఢ్, బస్తర్ ప్రాంతాల్లో మావోయిస్టుల పేరుతో గిరిజనులను హతమా రుస్తున్నారని తెలిపారు. గిరిజనులను తరమివేసి అటవీ సంపదను హస్తగతం చేసుకోవాలనే యోచనలో మోడీ ప్రభుత్వం ఉందన్నారు.



**ప్రజా హక్కుల రక్షణకు ఉద్యమించాలి...**

ప్రజా హక్కుల పరిరక్షణకు ఉద్యమించాలని బీవీ రాఘవులు పిలుపునిచ్చారు. సీపీఐ (ఎం) అలిండియా 24వ మహాసభలు ఈ మేరకు తీర్మానం చేశాయన్నారు. తినడానికి తిండి, ఉండటానికి ఇల్లు ప్రతి ఒక్కరికీ ఉపాధి, విద్యా, ఆరోగ్యం, వృద్ధాప్యంలో పింఛన్లను పథకాలుగా కాకుండా హక్కులుగా గుర్తించాలని మహాసభల్లో తీర్మానించినట్లు తెలిపారు. ఈ హక్కుల సాధనకు కమ్యూనిస్టులు ఉద్యమించాలని పిలుపు నిచ్చారు. ప్రజా ఉద్యమాలను ముందుకు తీసుకు పోవడమే శ్రీకాంత్ కు నిజమైన నివాళి అన్నారు. సీపీఐ(ఎం) అఖిల భారత కమిటీ తరపున శ్రీకాంత్ మృతికి సంతాపం, కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

**కష్టాలొస్తే గుర్తొచ్చేది కమ్యూనిస్టులే : తమ్మినేని వీరభద్రం**

ప్రపంచీకరణ ప్రక్రియలో భాగంగా ఆచరణలోకి తెచ్చిన స్వేచ్ఛా వాణిజ్యంపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆంక్షల్లో భాగంగా పన్నులు విధిస్తున్నాడని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం అన్నారు. అమెరికాకు పోటీగా మారిన సోషలిస్టు దేశం చైనాను నియంత్రించేందుకు ఆ దేశ ఎగుమతులపై ట్రంప్ 140% సుంకం విధిస్తున్నాడని తెలిపారు. 44వేల కోట్ల డాలర్ల చైనా ఉత్పత్తులపై పన్నులు విధించిన విషయాన్ని ప్రస్తావించారు. ఈ పన్నులను ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలు వ్యతిరేకిస్తున్నా ప్రధాని మోడీ నోరువిప్పటం లేదన్నారు. ప్రపంచ సెబబడిదారి విధానానికి అమెరికా నాయకత్వం వహిస్తుందన్నారు. బతుకే భారమయ్యే రోజులు రాబోతున్నాయి.. ఆ రోజు కాపాడేది కమ్యూనిస్టులేనని, కష్టమొస్తే కమ్యూనిస్టుల దగ్గరకు రావాల్సిందేనని తెలిపారు. మంత్రి పదవి ఇవ్వకపోతే సంగతి చూస్తామని సీఎంను హెచ్చరించే స్థితి వచ్చిందను, గీత దాటితే చర్యలు తప్పవని ముఖ్యమంత్రి పార్టీ శ్రేణులను హెచ్చరిస్తున్నారంటే గీత దాటే పరిస్థితులు వచ్చినట్టేగా అన్నారు. కాంగ్రెస్ చేసిన వాగ్దానాలు అమలు కావట్లేదన్నారు. ఖమ్మం జిల్లాలో పార్టీ విచ్చిన్న సందర్భంలో ఎర్రజెండాను కాపాడిన ధీరుడు యర్రా శ్రీకాంత్ అని పేర్కొన్నారు.

**అసమానతలపై ఉద్యమాలు: జాన్ వెస్లీ**

దోపిడీ, అసమానతలను రూపుమాపటమే కర్తవ్యంగా ఉద్యమాలు నిర్వహించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ పిలుపునిచ్చారు. శాస్త్రీయ భావాలు పెంపొందుతున్న తరుణంలో మనువాద ధోరణులు, మూఢవిశ్వాసాలను పెంపొందించే శక్తులు పుట్టుకొస్తున్నాయన్నారు. అసమానతలు లేని సమాజం కోసం పోరాడాల్సిన దశలో అందరితో కలిసిపోయి ప్రజా మన్ననలు పొందిన నాయకుడు శ్రీకాంత్ దూరం కావలం నష్టదాయకం అన్నారు. ఇంకా ఈ సంస్మరణ సభలో పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సీహెచ్ బాబూరావు, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య, జూలకంటి రంగారెడ్డి. పోతినేని సుదర్శన్. బండారు రవికుమార్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ సభ్యులు బుగ్గవీటి సరళ, సగర మేయర్ పునుకొల్లు నీరజ, డాక్టర్ యలమందలి రవీంద్రనాథ్, జీవీ మాల్ అధినేత గుర్రం ఉమామహేశ్వరరావు, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్ష, కార్యదర్శులు మెంతుల. శ్రీశైలం, చిన్నికృష్ణారావు మాట్లాడారు. పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యర్రా శ్రీనివాసరావు వందన సమర్పణ చేశారు. సభ ప్రారంభానికి ముందు యర్రా శ్రీకాంత్ చిత్రపటానికి పూలమాలలు, పూలు వేసి నివాళులు అర్పించారు. ఆయన మృతికి సంతాపంగా మౌనం పాటించారు. ఈ సభలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై విక్రమ్, మాచర్ల భారతి, బండి రమేశ్, కళ్యాణం వెంకటేశ్వర్లు, బొంతు రాంబాబు, మాదినేని రమేశ్, భూక్యా వీరభద్రం, బండి పద్మ. సీనియర్ నాయకులు పొన్నం వెంకటేశ్వర్లు, కుటుంబ సభ్యులు భార్య యర్రా సుకన్య, కుమారులు రంజిత్. శ్రవంత్, జ్ఞానేశ్, సోదరులు యర్రా రమేష్, యర్రా గోపి, నాగరాజు పాల్గొన్నారు.

# ఆడ బిడ్డ జననం తల్లిదండ్రులకు ఆనందం

**-స్పెషల్ ఆఫీసర్ రవి బాబు**

**-తల్లిదండ్రులకు శాలువా కప్పి సన్మానించిన అధికారుల బృందం**





**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



మా ఇంటి మణి దీపం కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని తిరుమలా పురం గ్రామంలో ఆడబిడ్డ జన్మకు కారణమైన తల్లిదండ్రు లు నెమలి సుజాత - గురవయ్య లను శాలువా కప్పి ఘనంగా సన్మానించిన అధికారుల బృందం. అనంతరం ఆ పాపకు స్పెషలాఫీసర్ సమక్షంలో జన్మదిన సర్టిఫికెట్ ఇవ్వడం జరిగింది. తిరుమలాపురం అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్షం ప్రోగ్రాం లో తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషణలు ఉండే ఆహార పదార్థాలు ఫుడ్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం జరిగింది.ఎగ్జిబిషన్ సందర్శించిన ఎ సి డి పి ఓ, ఎంపీడీవో,స్పెషల్ ఆఫీసర్ సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్పెషలాఫీసర్ రవిబాబు, ఎండిఓ ఎం ఎర్రయ్య,ఏ సి డి పి ఓ జే రత్నకుమారి, సూపర్వైజర్.పి.నాగమణి, హెచ్ వి విజయకుమారి, అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్, ఆశ కార్యకర్తలు తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# ఆ కుర్చీ కోసం ఇద్దరు మధ్య పోటీ.!.

**పిట్టపోరు..పిట్ట పోరు...పిల్లి తీర్చినట్లు అయింది.**

**సింగరేణి అటవీశాఖ కుర్చీ కథ కంచికేనా?**

**అటవీ శాఖకు ఏటీఎం పోస్టు నియామకం ఇక లేనట్లేనా??**

**ఆ సీటును పర్యావరణ శాఖ జిఎం అప్పగించారా??**




**కొత్తగూడెం సింగరేణి సూర్య, (మేజర్‌న్యూస్)–** ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణిలోని అటవీశాఖకు సంబంధించి ఏజిఎం పోస్ట్ నియామకం విషయంలో అనేక మలుపులు తిరిగింది. అదే శాఖలో పనిచేస్తున్న ఇద్దరు ఏజీఎం క్యాడర్ కు సంబంధించి అధికారులు ఆ పోస్ట్ తనకంటే తనకంటూ పోటీపడ్డారు. ఆ కుర్చీ కోసం ఇరువురు ఏజి ఎం స్థాయి అధికారులు రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానాన్ని సైతం ఆశ్రయించారు. ఆ ఇద్దరు అధికారులకు కాకుండా సింగరేణిలో పర్యావరణ శాఖ జిఎం గా పనిచేస్తున్న అధికారిని యాజమాన్యం నియమించింది. దీంతో పిట్ట పోరు..పిట్ట పోరు.. పిల్లి తీర్చినట్లు అయిందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. అటవీశాఖలో ఏటీఎం పోస్ట్ కోసం పోటీపడ్డ ఇరువురి అధికారులు చేసేదేమీ లేక రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం తీర్పు కోసం ఎదురుచూస్తున్నారు. ఏజీఎం పోస్ట్ కోసం పోటీపడ్డ ఇరువురి అధికారులు ఎప్పటినుండో ఆ పోస్ట్ కోసం ఎదురు చూస్తున్నట్లు వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. ఇరువురిలో ఒక ఏజిఎం స్థాయి అధికారికి మాత్రం అదే శాఖలో పనిచేస్తున్న కొంతమంది అధికారులు సంపూర్ణ మద్దతు ఉన్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. వేరొక ఏజీఎం సాయి అధికారికి కూడా సింగరేణిలో పనిచేస్తున్న ఒక ఆర్గనైజేషన్కు సంబంధించి న సభ్యులు పూర్తిస్థాయిగా మద్దతు ఇస్తున్నారని విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తుంది. సింగరేణి యాజమాన్యం తీసుకున్న నిర్ణయానికి కట్టుబడి ఉంటుందా లేదా అన్నది రాష్ట్ర హైకోర్టు తీర్పు వచ్చేంతవరకు వేచి చూడాల్సిందే.

# ఫీల్డ్ అసిస్టెంట్‌ల సమస్యలు పరిష్కరించాలి





అధికార్లులకు వినతి పత్రమ అందజేసిన ఫీల్డ్ అసిస్టెంట్‌లు

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** ఫీల్డ్ అసిస్టెంట్ ల సమస్యలు పరిష్కరించాలని జూలూరుపాడు మండల తహాశీల్దార్ స్వాతి బిందు,ఎంపీడీవో కరుణాకర్ రెడ్డి లకు మండల ఫీల్డ్ అసిస్టెంట్ యూనియన్ సభ్యులు వినతి పత్రాలను అందచేసారు.రాష్ట్ర ఐఎన్టియుసి కమిటీ పిలుపులో భాగంగా నిరసన కార్యక్రమం నిర్వహించామని, తహాశీల్దార్,ఎంపీడీఓ లకు తమ సమస్యలను వివరించామన్నారు.ఫీల్డ్ అసిస్టెంట్లు మాట్లాడుతూ తమకు 3 నెలలుగా వేతనాలు పెండింగ్ లో ఉన్నాయని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారంగా ఎఫ్టిఈ,పే స్కేల్,ఉద్యోగ భద్రత,హెల్త్ కార్డులు ఇతర సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జూలూరుపాడు మండల ఫీల్డ్ అసిస్టెంట్లు మూడు రమేష్, డి రవి,బి భద్రం, జి హరికిషన్,బి బాల్యా,డి నాగమణి,జి నాగేష్,బి జగదీష్,బి నరేష్,ఏ లక్ష్మి, ఎస్కె షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# సన్నబియ్యం అన్నం ఎలా ఉందమ్మా...!!





టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు

సన్న బియ్యం లబ్ధిదారుడు నర్సింగ్ వీరయ్య కుటుంబంతో కలిసి భోజనం

**సుజాతనగర్, సూర్య (మేజర్ న్యూస్)–** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న రేషన్ బియ్యం పథకం అమలు పట్ల ప్రజల్లో స్పందన తెలుసుకునే క్రమంలో భాగంగా సన్నబియ్యం లబ్ధిదారుడు సుజాతనగర్ గరీబ్ పేట గ్రామస్తులు నర్సింగ్ వీరయ్య ఇంట్లో స్థానిక కాంగ్రెస్ నాయకులతో వెళ్లి టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు భోజనం చేశారు. సన్నబియ్యం అన్నం ఎలా ఉందమ్మా..! అని అడిగి తెలుసుకున్నారు. సన్న బియ్యం పంపిణీ చేస్తుండటంతో డీలర్ దగ్గరకు వెళ్లి సన్న బియ్యం తెచ్చుకొని సంతోషంగా వండుకుని తింటున్నామని లబ్ధిదారులు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు వసంత చేసిన వంటకాలు ఎంతో రుచిగా ఉన్నాయని సన్న బియ్యం అన్నం ఎంతో రుచిగా ఉందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నదంతో ఇంటిల్లిపాది ఎంతో సంతోషంగా భోజనాలు చేస్తున్నారని చిన్నపిల్లలు కూడా ఎంతో సంతోషంగా ఉంటున్నారన్నారు. అందరికీ సమాజంలో సమానత్వం కల్పించేలా ఉన్నవాడైన లేనివాడైన ఒకే రకమైన భోజనం చేయాలని మంచి సంకల్పంతో సీఎం రేవంత్ రెడ్డి సన్న బియ్యం పేదలకు అందజేస్తున్నారని తెలిపారు. గ్రామాల్లో మహిళల నుండి పెద్ద ఎత్తున స్పందన లభిస్తుందని అన్నారు. అన్న మా ఇంటికి రండి భోజనం చేయండని సోదరీమణులు ఎంతో ఆప్యాయంగా పిలుస్తున్నారని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. సన్న బియ్యం పంపిణీ విషయంలో ఎలాంటి అవకతవకలు లేకుండా, లబ్ధిదారులందరికి అవి అందేలా చూడలని కాంగ్రెస్ శ్రేణులకు సూచించారు. ఆప్యాయంగా తనను ఇంటికి భోజనానికి పిలిచిన నర్సింగ్ వీరయ్య వసంత దంపతులకు నూతన వస్త్రాలు ఇచ్చి ఆశీస్సులు అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కసనబోయిన భద్రం, మైనారిటీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి కరీం పాషా, ఓబీసీ సెల్ బొబ్బల వెంకట్ యాదవ్, బీసీ సెల్ అధ్యక్షులు కసనబోయిన లక్ష్మణ్, నర్సింగ్ బిక్షం, రెడ్డిమల్ల వెంకన్న, పెద్ద వెంకన్న, రాములు, బి రవి, ఉపేందర్, వల్లపు పద్మ, వీరమ్మ, కృష్ణవేణి, సోషల్ మీడియా మండల కో–ఆర్డినేటర్ బిరెల్లి వీరభద్రం, మార్తి వెంకన్న, కసనబోయిన రామ్మూర్తి మధు, తిరుపతి, శ్రీను, వెంకటేష్, వేణు మరియు స్థానికులు పాల్గొన్నారు.

## తాళ్లూరి అంకుబాబుకి అభినందనలు తెలిపిన మాజీ కౌన్సిలర్లు



**లక్ష్మీదేవి పల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** లక్ష్మీదేవి పల్లి మండలంలో సూపర్డెంట్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న తాళ్లూరు అంకు బాబు కి పూర్తి అదనపు ఎంపీడీవో గా బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా తాజా మాజీ 35 వార్డ్ కౌన్సిలర్ రుక్మాంగదర్ బండారి వారికి శాలువ కప్పి సత్కరించి బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేసారు. తాళ్లూరి అంకుబాబు ఎంపీడీవో నుండి ఇంకా ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు కోలాపురి ధర్మరాజు, రుక్మాంగదర్ బండారి, తంగేళ్ల లక్ష్మణ్ పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో వ్యక్తులకు జరిమానా




**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)–** డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో ఇద్దరు వ్యక్తులకు జరిమాన విదిస్తూ కొత్తగూడెం స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ మెందు రాజమల్లు మంగళవారం తీర్పు చెప్పారు. కేసులు వివరాలు ఇలా.... పాల్వంచ టౌన్ ఎస్ఐ. డి. రాఘవయ్య వాహన తనిఖీ చేయుచుండగా ఒక వ్యక్తి అతిగా మద్యం త్రాగి తమ వాహనం నడుపు చుండగా వారిని ఆపి బ్రీత్ ఎనలైజర్ ద్వారా పరీక్షించగా అతిగా మద్యం త్రాగినట్లు రికార్డు కాగా వారిని కోర్టులో ప్రవేశపెట్టగా ఆ కేసులో జరిమానా చెల్లించారు. అదేవిధంగా కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్సై ఎస్. కె. మదార్ వాహన తనిఖీ చేయుచుండగా ఒక వ్యక్తిని బ్రీత్ ఎనలైజర్ ద్వారా పరీక్షించగా మద్యం త్రాగినట్టు రుజువు కాగా కోర్టులో ప్రవేశపెట్టగా అతనికి జరిమానా విధించారు.

## ముత్తినేని తండ్రి మరణం పట్ల సంతాపం తెలిపిన కొత్వాల



**పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)–** ప్రముఖ ఛానల్ ఎం హెచ్ 9 అధినేత పాల్వంచ నివాసి ముత్తినేని శ్రీనివాసరావు తండ్రి ముత్తినేని నాగేశ్వరరావు అనారోగ్యంతో మరణించారు. బుధవారం దమ్మపేట సెంటర్ లోని ముత్తినేని స్వగృహంలో నాగేశ్వరరావు భౌతిక కాయానికి రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పూలమాలవేసి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ అడ్వకేట్ తుమ్మల శివారెడ్డి, కాంగ్రెస్ నాయకులు కనగాల నారాయణరావు, బద్దికిషోర్, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, కందుకూరు రాము, దొప్పలపూడి సురేష్, డిష్ నాగేశ్వరరావు, పులి సత్యనారాయణ, చల్లగుండ్ల వీరభద్రం, కొత్తపల్లి సోమయ్య, మిర్యాల వెంకటేశ్వర్లు, కొప్పుల రవీందర్, ఉండేటి శాంతి వర్ధన్ కాపర్తి చారి, మస్నా శీను తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ సభను విజయవంతం చేయండి



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)–** ఎస్టీ తెగలలో వర్గీకరణ డిమాండ్ తో ఆదివాసీ హక్కుల పోరాటసమితి తుడుందెబ్బ ఆధ్వర్యంలో నేడు ఇల్లందులో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంపిడి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. సభ విజయవంతం కై బుధవారం మండల కేంద్రంలో ద్విచక్ర వాహనాల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1996 ఆగస్టు 06 వ తారీఖున తుడుందెబ్బ ఏర్పడిన దగ్గర నుండి ప్రధానమైన డిమాండ్ ఎస్టి తెగలలో వర్గీకరణ జరగాలని డిమాండ్ తో ముందుకు వెళుతున్నదని అన్నారు. దేశ అత్యున్నత స్థానం, సుప్రీంకోర్టు 2024 ఆగస్టు 1 వ తేదిన ఎస్సీ ఎస్టీ లలో వర్గీకరణ చేసుకోవచ్చు అని ఆయా రాష్ట్రాలకు పిలుపునిస్తూ జడ్జిమెంట్ తీర్పు ఇవ్వడం జరిగిందని అన్నారు. నేటి వరకు కూడా ఎస్టీ వర్గీకరణ జరగకపోవడం శోచనీయమని అన్నారు. ఇప్పటికైనా పాలకవర్గాలు ఎస్టీ వర్గీకరణ చేయాలని డిమాండ్ చేశారు. ఎస్టీ వర్గీకరణ ప్రధాన డిమాండ్తో నిర్వహించబోయే ఈ బహిరంగ సభకు ఆదివాసి ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గోవింద నరసింహారావు, చింత వేంకటేశ్వర్లు,వజ్జ యర్రయ్య , సర్నపాక కిషనరావు, మోకాళ్ళ మహేందర్ , కుంజ రామస్వామి, కుంజా సత్యం, జవ్వాజి జోషి, కిరణ్ , శోభన్ బాబు , ప్రసాద్, రాజేందర్, అశోక్,జగ్గారావు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి విశ్వవ్యాప్త విస్తరణకు నైనీబొగ్గు గని తొలిమెట్టు





### ప్రజా పాలనలో ఇతర రాష్ట్రాలకు సింగరేణి విస్తరణ

### ఒడిశా లో సింగరేణి గని ఏర్పాటు.. యావత్తు తెలంగాణకే గర్వకారణం

### 13 దశాబ్దాల సింగరేణి చరిత్రలో నైనీ గని ప్రారంభం ఒక సువర్ణాధ్యాయం

### ఒడిశా లో నైనీ గనిని వర్చువల్ గా ప్రారంభించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖామంత్రి భట్టి విక్రమార్కమల్లు

**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్)-** సింగరేణి సంస్థ తన 136 సంవత్సరాల సుదీర్ఘ చరిత్రలో తొలిసారిగా ఇతర రాష్ట్రంలో బొగ్గు గని ప్రారంభించుకోవడం ఒక సువర్ణ అధ్యాయమని, ఒడిశా రాష్ట్రంలో నైనీ గని ప్రారంభంతో సింగరేణి తన విశ్వవ్యాప్త విస్తరణకు శ్రీకారం చుట్టిందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధనశాఖ మంత్రి భట్టి విక్రమార్కమల్లు పేర్కొన్నారు. బుధవారం మహాత్మా జ్యోతి రావ్ పూలే ప్రజా భవన్ నుంచి ఆయన ఒడిశా రాష్ట్రంలో సింగరేణి చేపట్టిన నైనీ బొగ్గు బ్లాక్ ను వర్చువల్ గా ప్రారంభించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ ఒడిశాలో గని ప్రారంభించడం సింగరేణి సంస్థ కే కాకుండా యావత్తు తెలంగాణ రాష్ట్రానికి ఒక ఆనందకరమైన సందర్భం అన్నారు.ఈ బొగ్గు బ్లాక్ను సింగరేణి కి కేటాయించి తొమ్మిది ఏళ్ళు అయినప్పటికీ వివిధ రకాల అనుమతులు అందడంలో జాప్యం వల్ల ప్రారంభానికి నోచుకోలేదన్నారు. ఏడాది క్రితం ప్రజా ప్రభుత్వం కొలువు దీరిన వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, తాను కేంద్ర బొగ్గు శాఖ మంత్రిని పలుమార్లు కలిసి పూర్తి అనుమతులకు సానుకూలత సాధించామన్నారు. ప్రభుత్వం చూపిన ప్రత్యేక చొరవ వల్లే ఏడాదిలోనే దీనిని ప్రారంభించుకోవడం ప్రజా ప్రభుత్వానికి సింగరేణి అభివృద్ధిపై ఉన్న నిబద్ధతను తెలియజేస్తుందని పేర్కొన్నారు. నేడు ఒడిశాలో ప్రారంభించిన నైనీ బొగ్గు బ్లాకు సింగరేణి విస్తరణలో ఒక తొలి అడుగు గా ఆయన అభివర్ణించారు. ఇక్కడి నుండి ఇతర రాష్ట్రాలకు ఇతర దేశాలకు కూడా సింగరేణి విస్తరిస్తుందన్నారు. త్వరలో సింగరేణి గ్లోబల్ కంపెనీగా రూపుదిద్దుకోనుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నైనీ గని ప్రారంభానికి సహకరించిన కేంద్ర బొగ్గు శాఖ మంత్రి కిషన్ రెడ్డికి, ఒడిశా ప్రాంతానికి చెందిన కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, ఒడిశా రాష్ట్ర ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మార్ఝికి, స్థానిక ఎమ్మెల్యే అగస్థీ బెహరా, ఇతర ప్రజాప్రతినిధులకు తన ధన్యవాదాలు తెలిపారు.

**అంగూల్ అభివృద్ధి కి పూర్తి కృషి...**

గత ఏడాది జులైలో తన ఒడిశా పర్యటన సందర్భంగా అంగూల్ ప్రాంత అభివృద్ధికి తాను ఇచ్చిన ప్రతీ హామీని త్వరలోనే సింగరేణి సంస్థ అమలు జరుపుతుందని,ఆ ప్రాంత సర్వతో ముఖాభివృద్ధికి కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు. సింగరేణి ప్రభుత్వ రంగ సంస్థ అని, కేవలం వాణిజ్యం కోసం పనిచేసే కంపెనీ కాదని, సామాజిక స్పృహతో ఇక్కడ కార్యక్రమాలు చేపడతామని భరోసా ఇచ్చారు.అంగూల్ ప్రాంత ప్రజల ఉపాధి అవకాశాలు మరింతగా మెరుగుపరచడం కోసం 1600 మెగావాట్ల థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని కూడా నైనీ కి సమీపంలో ఏర్పాటు చేయాలని నిర్ణయించామని, దీనికి సంబంధించిన స్థల సేకరణకు ఒడిశా ప్రభుత్వం సహకరించాల్సిందిగా కోరారు. ఇతర రాష్ట్రంలో తొలిసారిగా బొగ్గు తవ్వకం ప్రారంభించిన సింగరేణి, ఈ గనిని ఆదర్శప్రాయంగా నిర్వహించాలని కోరారు.తెలంగాణ ప్రజలందరి తరపున, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తరపున ఒడిశా రాష్ట్ర యావత్ ప్రజానీకానికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా ఒడిశాలో సింగరేణి బొగ్గు గని ప్రారంభించడం ఒక చరిత్రాత్మక సందర్భమని, ఇది సింగరేణి అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. నైనీ బొగ్గు గని వద్ద జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే అగస్తి బెహరా ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ తమ ప్రాంతంలో సింగరేణి బొగ్గు గని ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందని, ఈ గనికి సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు.అంగూల్ అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. తమ రాష్ట్రంలో బొగ్గు గని ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కి, సింగరేణి సీఎండీకి తన శుభాకాంక్షలు తెలియజేశారు. నైనీ నుంచి ప్రారంభోత్సవ సభకు అధ్యక్షత వహించిన సింగరేణి సంస్థ సీఎండీ ఎన్ బలరామ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు చూపిన ప్రత్యేక చొరవ, సహకారం వలన నైనీ బొగ్గు బ్లాక్ ను ప్రారంభించుకో గలిగామన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వ మార్గ నిర్దేశంలో థర్మల్ పవర్ ప్లాంట్ను కూడా ప్రారంభిస్తామని, మరిన్ని అభివృద్ధి, విస్తరణ కార్యక్రమాలను విజయవంతంగా చేపడతామన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా భవన్ నుంచి ట్రాన్స్ కో సీఎండీ కృష్ణ భాస్కర్, ఓఎస్డీ సురేందర్ రెడ్డి, సింగరేణి ఈడీ(కోల్ మూమెంట్) ఎస్డి.ఎం.సుభానీ పాల్గొనగా.. నైనీ నుంచిసంస్థ డైరెక్టర్లు ఎల్వీ సూర్యనారాయణ, కె.వెంకటేశ్వర్లు, నైనీ జీఎం టి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.





# ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్‌లు పెంచాలి



**అశ్వారావుపేట సూర్య, (మేజర్‌న్యూస్)-** వచ్చే విద్యాసంవత్సరంలో ప్రతీ పాఠశాలలో అడ్మిషన్లు పెంచేందుకు ప్రతి పాధ్యాయుడు కృషి చేయాలని ఎంఇఓ ప్రసాదరావు అన్నారు. స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ప్రధానోపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం విద్యార్థులకు కావాల్సిన అన్ని సౌకర్యాలనూ కల్పిస్తుందని ప్రైవేటుకు ధీటుగా బోధన నిర్వహిస్తున్నారని విద్యార్థుల సంఖ్యను కూడా పెంచుకోవాలని ఇందుకు ఉపాధ్యాయులందరూ తగిన ప్రణాళికలు వేసుకొని ప్రయత్నించాలని అన్నారు. వచ్చే విద్యాసంవత్సరానికి ఏకరూప దుస్తులను అన్ని పాఠశాలలకు అందించడం జరిగిందని వాటిని టైలర్లకు ఇచ్చి జూన్ 1వ తేదీనాటికి విద్యార్థులకు అందించేలా సిద్ధంగా ఉంచాలని, 3,4,5 తరగతుల పిల్లలకు నోట్ బుక్కు అందిస్తున్నామని విద్యార్థులు వేసవి శెలవుల్లో వాటిని వినియోగించేలా ఇంటిపనిని ఇవ్వాలని గ్రంథాలయ పుస్తకాలను కూడా వినియోగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్సు ప్రధానోపాధ్యాయులు పి హరిత. ఆర్ పద్మావతి, కొండలరావు, ఉపాధ్యాయులు, సి.ఆర్.పిలు పాల్గొన్నారు.


## రాసూరి శంకర్‌కి నివాళులర్పించిన, యూనియన్ల నాయకులు వర్క్ షాప్ ఉద్యోగులు



**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్)-** సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని ఏరియా వర్క్ షాప్‌లో ఉద్యమకారుడు, లేబర్ కాంట్రాక్ట్ యూనియన్ ప్రెసిడెంట్, రాసూరి శంకర్, మాజీ వైండింగ్ ఇంజన్ ఆపరేటర్ పి.వి.కే-5 షాఫ్ట్ నందు విధులు నిర్వహించి గత నెలలో మెడికల్ ఇన్ వ్యాల్యుడు అయ్యారు. వారు మరణించడం అత్యంత బాధాకరం. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, ఏరియా వర్క్ షాప్ ఐ ఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, ఫిట్ సెక్రటరీ ఎండి సత్తార్ పాషా, ఏఐటీయూసీ ఫిట్ సెక్రటరీ మధు కృష్ణ, వర్క్ షాప్ ఉద్యోగులందరూ పాల్గొని, మౌనం పాటించి ఘనంగా నివాళులు అర్పించారు. ఆ భగవంతుని ప్రార్థిస్తూ, వారి కుటుంబానికి ఎల్లవేళలా వారి కుటుంబానికి అండగా ఉంటామని. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్స్ వై.రవి, బి వెంకట్రా%శీ%, యు.రమేష్ బాబు, రోషన్, ఎస్డి యాకుబుద్దీన్, బ్రాంచ్ సెక్రటరీ ఎం. అశోక్, ఆర్గనైజేషన్ సెక్రటరీ సంఘవిర ఐమన్స్, వెంకట్ స్వామి, నాయకులు, సముద్రాల శ్రీనివాస్, జయరాజ్, చందులాల్, గుగ్గిళ్ళ శ్రీనివాస్, బింగి గోపాల్, శ్రీమన్నారాయణ, బాబర్ పాషా, కరీం, సామ్యూల్, సుధాకర్, శ్రీకాంత్ శర్మ, రవికుమార్, కృష్ణ, ప్రసాద్, బాబుద్దిన్, బెల్లంకొండ, సమ్మయ్య, కర్ణాకర్, కిరణ్, కొప్పుల కుమార్, దుర్గా ప్రసాద్, గౌరీ వరప్రసాద్, ఖాజా పాషా, తాహెర్ అలీ బేగ్, ఎస్ కే రియాజ్, ఆధార్, మురళి, ప్రభాకర్, నరేష్, మోహన్, ప్రవీణ్, మహేష్, టిఆర్ఎస్ రాజు, కనకయ్య, రాజయ్య, అస్గర్ అలీ, కిషన్, ముజాహిద్, నరేష్, రమేష్, మల్లికార్జున్, పరశురాం, కేజీ శ్రీనివాస్, బండి సంపత్, రాజ్ కుమార్, ఆల్ ట్రేడ్ అప్రెంటిస్, డిఎల్ఆర్ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి మెయిన్ హాస్పిటల్ కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

### ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సీఎంఓకి వినతి



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)-** సింగరేణి కొత్తగూడెం ప్రధాన ఆసుపత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు పెరిగిన పని భారం కనుగునంగా రోజువారి విధులకు తీసుకునే కార్మికుల సంఖ్యను పెంచాలని,రక్షణ చర్యలు చేపట్టాలని సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్-ఏఐటీయూసీ ఆధ్వర్యంలో బుధవారం మెయిన్ హాస్పిటల్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఆర్ కిరణ్ రాజ్ కుమార్ కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఏఐటీయూసీ నాయకులు కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య, ఉపాధ్యక్షులు కే డబ్ల్యూ కిష్టాఫర్ లు మాట్లాడుతూ గత 20 సంవత్సరాలు పైగా పనిచేస్తున్న హౌస్ కీపింగ్ మరియు క్లీనింగ్ కాంట్రాక్ట్ కార్మికులు అరకోర మస్టర్లతో, చాలీచాలని వేతనాలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారికి నెలకు కనీసం 26 మాస్టర్లు వచ్చేటట్లుగా చర్యలు చేపట్టాలని నాయకులు కోరారు. సింగరేణి మెయిన్ హాస్పిటల్ రోజురోజుకు అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో కాంట్రాక్ట్ కార్మికులకు పెరుగుతున్న పని భారంను పరిగణలోకి తీసుకోవాలని, వారికి మెరుగైన వైద్యం,సరైన రక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సతీష్, విజయ్, రమేష్, రాంబాబు, లలిత, రాజ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.